




www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 2 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 246 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ములుగు జిల్లాలో భారీ ఎన్ కౌంటర్

ఏడుగురు మావోయిస్టులు మృతి



# ప్రజాపాలన సంబురాలు..

## రాష్ట్ర స్థాయిలో జరిగే కార్యక్రమాలివే !

**హైదరాబాద్ (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7వ తేదీ నాటికి సంవత్సరం పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రభుత్వంలో సోమవారం నుంచి తొమ్మిది రోజుల పాటు ప్రభుత్వం ప్రజాపాలన ఉత్సవాలు పేరిట వరుస కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

రాష్ట్ర పండుగ వాతావరణంలో కార్యక్రమాలు జరిపేలా ఇప్పటికే జిల్లా స్థాయిలో మంత్రులు సమావేశాలు నిర్వహించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. కాగా, తొమ్మిది రోజుల విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా రోజువారీ పనులను ఆయా మున్సిపల్ కమిషనర్లు షెడ్యూల్ విడుదల చేశారు.

రాష్ట్ర స్థాయిలో జరిగే కార్యక్రమాలివే..
డిసెంబర్ 2 :
16 నర్సింగ్ మరియు 28 పారా మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం.
213 కొత్త అంబులెన్సులు ప్రారంభం.
33 ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌ల ప్రారంభం.
ట్రాఫిక్ వాలంటీర్లుగా ట్రాన్స్‌జెండర్లపై పైలట్ ప్రాజెక్టు.



## ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై

# సీఎం సమీక్ష..



**హైదరాబాద్ (అక్షరం న్యూస్)**
వచ్చే యాభై ఏళ్ళ అవసరాలకు సరిపడేలా ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం ఉండాలని.. నాణ్యత విషయంలో ఎక్కడా లోపం లేకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వందల ఏళ్ళ చరిత్ర కలిగిన ఉస్మానియా ఆస్పత్రిని భావితరాలకు అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించేలా తీర్చి దిద్దాలని స్పష్టం చేశారు.
ఆదివారం హైదరాబాద్‌లో ఉస్మానియా ఆసుపత్రి పనులకు సంబంధించిన అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రహదారులపై ఆయన పలు కీలక సూచనలు చేశారు.
ఆసుపత్రికి కావాల్సిన మౌలిక సదుపాయాలు.. తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర పనుల కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అందుకోసం అన్ని శాఖలతో సమన్వయం కోసం నోడల్ ఆఫీసర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి దాన కిషోర్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు.

## ప్రతి ఎకరానికి సాగు

# నీరందిస్తాం

### పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం



**హైదరాబాద్ (అక్షరం న్యూస్)**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లతో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.
గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు, కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## సంక్రాంతి తర్వాత రైతు భరోసా

# పైసలు వేస్తాం

**హైదరాబాద్ (అక్షరం న్యూస్)**
రైతు భరోసాను కొనసాగిస్తామని ,. సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వారి ఖాతాలలో వేస్తామని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ ,ఇప్పటికే రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని చెప్పారు. అసెంబ్లీలో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు..
వరికి రూ.500 బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతోనే భోజనం వడ్డించేలా ఆదేశాలు ఇచ్చామని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణను అప్పులమయంగా చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు.
ఈ ఏడాది కాలంలోనే 20వేల కోట్ల రుణమాఫీ చేశామని.. ఇది దేశంలోనే ఒక రికార్డు అని చెప్పారు. అసెంబ్లీలో విధి విధానాల పై చర్చించి సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామన్నారు. సన్నాలకు రూ. 500బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.
బీఆర్ఎస్, బీజేపీ రూపంలో వచ్చే మారీచులను రైతులు నమ్మొద్దని అన్నారు. బీపీటీ, హెచ్ఎంటీ, తెలంగాణ సోనా వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తుందన్నారు.

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గుజరాత్ గులామని విమర్శించారు. ఆయనకు తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలపై చర్చిద్దాం రావాలని సీఎం సవాల్ విసిరారు.

తెలంగాణను అప్పుల్లో ముంచారు
రాష్ట్రంపై రూ. 7లక్షల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు. ప్రతినెలా రూ. 6500 కోట్లు వడ్డీకే కట్టాల్సి వస్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలాదిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి గతంలో ఎవరూ బయటపెట్టలేదని చెప్పారు.
ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రతిపక్షాల మాటలను నమ్మొద్దని అన్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అధైర్యపడకుండా




## తెలంగాణపైనా ఫెంగల్

# తుఫాన్ ఎఫెక్ట్..



# భారత్ సంచలనం

### బ్యాడ్మింటన్‌లో మూడు టైటిళ్లు కైవసం !



## జీడీపీ వృద్ధి రేటు రెండేళ్ల కనిష్టానికి

# పడిపోయింది

### లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



# తెలంగాణపైనా ఫెంగల్ తుఫాన్ ఎఫెక్ట్..

**హైదరాబాద్ (అక్షరం న్యూస్)**

తమిళనాడును వణికిస్తున్న ఫెంగల్ తుఫాను తెలంగాణ రాష్ట్రం పైనా ప్రభావం చూపనుంది. ఇప్పటికే పొరుగు రాష్ట్రం ఏపీలోని చాలా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా ఫెంగల్ తుఫాన్ ఎఫెక్ట్‌తో వర్షాలు కురవనున్నాయి.

ఈ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది.

ఆది, సోమ వారాల్లో కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. ఫెంగల్ ఎఫెక్టుతో రాష్ట్రంలో రానున్న మూడు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు- వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

పెరుగుతున్న చలి తీవ్రత..

అదే సమయంలో రాష్ట్రంలో చలి తీవ్రత కూడా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని రోజులుగా తెలంగాణలో ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. చలి పంజా దాటికి ప్రజలు అనారోగ్య భారిన పడి ఆసుపత్రుల్లో చేరుతున్నారు.

# ప్రజాపాలన సంబురాలు..

డిసెంబర్ 3 :
హైదరాబాద్ రైజింగ్ కార్యక్రమాలు.
ఆరంగర్ నుండి జూ పార్క్ ఫ్లైఓవర్ ప్రారంభం.
రూ. 150 కోట్లు విలువైన బ్యూటిఫికేషన్ పనుల ప్రారంభం
కేబీఆర్ పార్క్ సమీపంలో 6 జంక్షన్ల అభివృద్ధి పనుల ప్రారంభం.

డిసెంబర్ 4 :
తెలంగాణ ఫారెస్ట్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ భవన శంకుస్థాపన.

డిసెంబర్ 6 :
వర్చువల్ సఫారి మరియు వృక్ష పరిచయం కేంద్రం ప్రారంభం.
9,007 మందికి నియామక పత్రాల పంపిణీ.

డిసెంబర్ 5 :
ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభం.
స్వయంసహాయక గ్రూపుల్లో చర్చలు
3 (మేడ్చల్, మల్లేపల్లి, నల్గొండలో) అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ప్రారంభం.
ఘట్‌కేసర్‌లో బాలికల ఐటీఐ కాలేజీ ప్రారంభం.

యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుదుత్పత్తి ప్రారంభం.
244 విద్యుత్ ఉపకేంద్రాల శంకుస్థాపన.

డిసెంబర్ 7 :
స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభం
పోలీస్ బ్యాండ్ ప్రదర్శన.
తెలంగాణ కళా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు.

డిసెంబర్ 8 :
7 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టుల ప్రారంభం
130 కొత్త మీ-సేవల ప్రారంభం.
ఏఐ సిటీకి భూమిపూజ
స్పోర్ట్స్ యూనివర్శిటీకి శంకుస్థాపన.
తెలంగాణ కళా ప్రదర్శనలు, సాంస్కృతిక వేడుకలు.

డిసెంబర్ 9 :
లక్షలాది మంది మహిళా శక్తి సభ్యుల సమక్షంలో తెలంగాణ తల్లి విగ్రహా ఆవిష్కరణ.
ట్యాంక్ బండ్ మీద ముగింపు వేడుకలు.
డ్రోన్ షో, ఫైర్ వర్క్, ఆర్ట్ గ్యాలరీ, వివిధ స్టాళ్ల ఏర్పాటు.

# ప్రతి ఎకరానికి సాగు నీరందిస్తాం

%అనంతరం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు పండించారన్నారు. గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తి కరంగా ఉందన్నారు.

డిసెంబర్ 4న సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100 శాతం ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని ఆదేశించారు.

సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా కొనుగోలు చేయాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాలన్నారు. రాబోయే సంవత్సరంలో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామన్నారు.

సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లతో 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం 95 శాతం పూర్తయిందని, డిసెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నుంచి రైతులకు సాగు నీరు అందించాలని, పాలకుర్తి ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలు, నీటి కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలన్నారు.

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.

సన్నాలకు బోనస్ తో రైతుల్లో ఆనందంలి లిమంత్రి శ్రీధర్ బాబు

సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందించడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.అధికంగా లాభం చేకూరుతుందని, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని , గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలన్నారు.

చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలన్నారు. దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. పోతారం ఎత్తిపోతలకు పథకం, భీం ఘనపూర్ ఎత్తిపోతల పథకం పనుల ప్రతిపాదనలు అందజేయాలన్నారు.

నాణ్యమైన భోజనం అందేల చూడాలిలిలిమంత్రి పొన్నం ప్రభాకర్

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలలో కలెక్టర్ల తో పాటు ఉన్నతాధికారులు సందర్శించి నాణ్యమైన భోజనం అందేలా చూడాలి. మెస్ చార్జీలను గ్రీన్ ఛానల్ ద్వారా అందిస్తున్నామన్నారు. ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని, రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారన్నారు. గౌరవెల్లి గండేపల్లి ప్రాజెక్టులను లింక్ చేసి సమాంతరంగా నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి బండ్ నిర్మాణం చివరి దశలో ఉందని, కాలువల పనులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలని, భూ సేకరణ పై ఎటువంటి కోర్టు నిబంధనల లేనందున ముందుగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.
ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారత్ సంచలనం

%సయ్యద్ మోడీ అంతర్జాతీయ సూపర్ 300 టోర్నీలో భారత దిగ్గజ షట్లర్ పీవీ సింధు అదరగొట్టింది. ఆదివారం లక్నోలోని బాబు బనారసి దాస్ బ్యాడ్మింటన్ అకాడమీలో జరిగిన ఫైనల్స్ లో సింధు విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది.

మహిళల సింగిల్స్ ఫైనల్లో టాప్ సీడ్ సింధు వరుస వరుస సెట్లలో విజయం విజయం సాధించి.. చైనాకు చెందిన లుయో యు వును 21-14, 21-16 పాయింట్ల తేడాతో చిత్తు చేసింది. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత, సంధు చివరిసారిగా 2022లో సింగపూర్ ఓపెన్‌లో బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్‌లో టైటిల్‌ను గెలుచుకుంది. అయితే, దాదాపు రెండేళ్ల తర్వాత సింధుకి ఇదే తొలి టైటిల్ కావడం విశేషం.

సేన్ విజృంభణ

మరోవైపు, పురుషుల సింగిల్స్ టైటిల్‌ను కూడా భారత్ గెలుచుకుంది. సింగపూర్‌కు చెందిన జియా హెంగ్ జాసన్ తేహ్‌తో తలపడిన లక్ష్య సేన్%ి% వరుస గేమ్‌లలో విజృంభించాడు. 21-6, 21-7 పాయింట్ల తేడాతో జియా హెంగ్‌ను చిత్తు చేసిన సేన్.. 28 నిమిషాల్లో మ్యాచ్‌ను ముగించి టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.

తనీషా క్రాస్టో, ధ్రువ్ కపిల జోడీ దూకుడు..

మహిళల డబుల్స్‌లో గాయత్రీ గోపీచంద్-తెరెసా జాలీ జోడీ విజేతగా నిలిచింది. బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌కు అర్హత సాధించిన ఈ రెండో సీడ్ భారత జోడీ%ి% 41 నిమిషాల్లో చైనాకు చెందిన లీ జింగ్ బావో %-% లీ కియాన్‌లను 21-18, 21-11తో ఓడించి టైటిల్ చేజిక్కించుకుంది. ఈ టోర్నీలో టైటిల్ గెలిచిన తొలి భారత మహిళల డబుల్స్ జోడీగా రికార్డు సృష్టించింది.

అయితే మిక్స్‌డ్ డబుల్స్ లో మాత్రం భారత్ కు నిరాశే మిగిలింది. ఫైనల్లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జోడీ ఓటమిపాలైంది. ఐదో సీడ్ ధృవ్-తనీషా జోడీ 21-18, 14-21, 8-21తో ఆరో సీడ్ థాయ్ జంట డెచాపోల్ పువారానుక్రోహ్- సుపిస్సారా పావ్‌సంప్రాన్ చేతిలో ఓడిపోయింది.

## ముఖ్య అనుచరుడి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యేమదన్ మోహన్ రావు

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 1/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండలకేంద్రంలో ని కళ్యాణి గ్రామ మాజీ ఎంపీటీసి ఎమ్మెల్యే మదన్ మోహన్ ముఖ్య అనుచరుడు శ్రీధ ర్ గౌడ్ హైదరాబాద్ లోనికిమ్స్ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శనివారంమృతిచెందగా అయన వైద్యానికి అయినమొత్తంఖర్చులు ఎమ్మెల్యే స్వయంగాభరించిభౌతికకాయా న్ని కుటుంబ సభ్యులకు ఇప్పించారు ఆది వారం కళ్యాణి గ్రామంలో ఆయన అంత్యక్రి యల్లో పాల్గొనిభౌతిక కాయానికిపూలమా ల వేసి నివాళులర్పించిఆయనఆత్మకు శాం తి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు భౌతికకాయం దగ్గర భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే కన్నీరు పెట్టుకున్నారు శ్రీధర్ గౌడ్ మృతితో మంచి అనుచరుడిని కోల్పోయా ననిఎమ్మెల్యే విచారంవ్యక్తంచేశారు కుటుం బ సభ్యులకు ధైర్యాన్ని కల్పించి అంత్యక్రి యల్లో పాల్గొన్నారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు



## ప్రారంభమైన ప్రజాపాలన విజయోత్సవాలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఆదివారం మొదటి రోజు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం సీతారాంపురం జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచన పోటీలలో మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ వ్యాసరచన పోటీలో ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ స్థానం అనిల్ జెడ్పిహెచ్ఎస్ ఎల్లంపేట్ విద్యార్థి,ద్వితీయ స్థానం అర్జున్ జెడ్పిహెచ్ఎస్ సీతారాంపురం:తృతీయ స్థానం వైష్ణవి సెయింట్ అగస్టిన్,తెలుగు మాధ్యమంలో ప్రథమ స్థానం అనూష కేజీబీవీ మరిపెడ,ద్వితీయ స్థానం నవీన్ జడ్.పి.హెచ్.ఎస్ వీరారం,తృతీయ స్థానం అమూల్య జడ్.పి.హెచ్.ఎస్ తానంచర్ల చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు.ఈ ఆరుగురు విద్యార్థులు జిల్లాస్థాయిలో సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహించే వ్యాసరచన పాల్గొంటారని మండల విద్యాశాఖ అధికారి అనిత దేవి అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ అధ్యక్షులుగా మండల విద్యా శాఖాధికారిణి శ్రీమతి జి. అనితా దేవి,కన్వీనర్ రాంపురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శశిధర్,సహాయక ఉపాధ్యాయులు రమేష్,లక్ష్మీనారాయణ,స్వప్న,సిఆర్పి లు శ్రీను,హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.



## ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై సీఎం సమీక్ష..

ఉస్మానియా ఆసుపత్రిని గోషా మహల్ స్టేడియంకు తరలించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గతంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని తాజాగా నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ఆయన అధికారులకు సూచించారు.
రాబోయే 50 ఏళ్ల అవసరాలను బేరీజు వేసుకుని కొత్త ఆసుపత్రికి రూపకల్పన చేయాలన్నారు. ఆసుపత్రికి నాలుగు వైపులా రహదారులు ఉండేలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ చిక్కులు లేకుండా కనెక్టివిటీ రోడ్లను అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ మేరకు రహదారుల విస్తరణకు వెంటనే సర్వే పనులను ప్రారంభించాలని సీఎంగారు ఆదేశించారు.

కాగా, గోషామహాల్‌లో దాదాపు 32 ఎకరాల్లో పోలీస్ స్టేడియం, పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కొత్త ఆసుపత్రిని నిర్మించాలని.. అందుకు సంబంధించిన స్థలాన్ని వైద్య ఆరోగ్య శాఖకు బదిలి చేయాలని అధికారులకు గతంలో సీఎం ఆదేశించారు. ఇక పోలీస్ స్టేడియం వైద్య ఆరోగ్య శాఖకు బదలాయించడంతో.. ప్రత్యామ్నాయ స్థలాన్ని పోలీస్ శాఖకు కేటాయించాలని సీఎం ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌తోపాటు- పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వేస్తాం

అమలు చేస్తామని అన్నారు. రైతులను రాజు చేయాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. 2023 వానాకాలంలో రైతు బంధును కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. రైతులు సన్న వడ్లు పండించాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు.తాము అధికారంలోకి రాగానే రూ. రూ. 7625 కోట్లు రైతుబంధు నిధులు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు.రైతు భరోసాను కొనసాగిస్తాం..”రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం ఈ విషయాలను ఎప్పుడూ బయటపెట్టలేదు. అధికారంలోకి రాగానే అన్ని అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రైతులకు తొలి ప్రాధాన్యం ఇస్తుంది కాంగ్రెస్ ఒక్కటే. నెహ్రూ నుంచి వైఎస్సార్ దాకా రైతులే మా ఎజెండా. కేసీఆర్ బకాయి పెట్టిన రైతుబంధును మేం చెల్లించాం. అధికారంలోకి రాగానే రూ.7,625కోట్ల రైతుబంధు నిధులు చెల్లించాం. ఆగస్టు 15నాటికి 22.22లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశాం. ఆగస్టు 15నాటికి రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమచేశాం. నిన్న 3.14లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ2,747కోట్లు వేశాం. ఇప్పటివరకు 25.35 లక్షలమంది రైతుల ఖాతాల్లో.. రూ.21వేల కోట్లు జమ చేశాం. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ రైతులను మోసం చేసింది. రైతు భరోసాను కొనసాగిస్తాం. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు వేస్తాం.అని చెప్పారు రేవంత్.

## జీడీపీ వృద్ధి రేటు రెండేళ్ల కనిష్టానికి పడిపోయింది

న్యూఢిల్లీ: భారతదేశ జీడీపీ వృద్ధి రేటు రెండేళ్ల కనిష్ట స్థాయి 5.4 శాతానికి పడిపోయిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో కొద్ది మంది బిలియనీర్లు మాత్రమే లబ్ధి పొందుతున్న వరకూ ఆర్థిక వ్యవస్థలో ఎలాంటి పురోగతి ఉండదని ట్వీట్ చేశారు. రైతులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజానీకం, పేదలు ఆర్థిక సమస్యలతో పోరాడుతూనే ఉన్నారని రాసుకొచ్చారు.

రిటైల్ ద్రవ్యోల్బణం 6.21 శాతానికి పెరిగిందని, గత ఏడాది అక్టోబర్‌తో పోలిస్తే, ఆలుగడ్డలు, ఉల్లి ధరలు 50 శాతం పెరిగాయని, రూపాయి విలువ 84.50కు పడిపోయిందని అన్నారు. నిరుద్యోగం ఇప్పటికే 45 సంవత్సరాల కంటే అధిక నిరుద్యోగిత స్థాయిని నమోదు చేసిందని చెప్పారు. ఈ గణాంకాలు చూస్తే పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థమవుతుందన్నారు. గత ఐదేళ్లలో కార్మికులు, ఉద్యోగులు, చిన్నవ్యాపారుల ఆదాయం నిలిచిపోవడం, గణనీయంగా తగ్గపోవడం జరిందన్నారు.
ఆదాయం తగ్గడంతో డిమాండ్ కూడా తగ్గిందని, రూ.10 లక్షల కంటే తక్కువ ధరల కార్ల షేర్లు 2019లో 80 శాతం ఉండగా ఇప్పుడు 50 శాతం కంటే తగ్గిపోయిందని రాహుల్ వివరించారు. తక్కువ ధరల ఇళ్ల మొత్తం అమ్మకాల వాటా గత ఏడాది 38 శాతం ఉండగా, అది ఇప్పుడు 22 శాతానికి పడిపోయిందని చెప్పారు. ఎఫ్ఎంసీజీ ఉత్పత్తుల డిమాండ్ ఇప్పటికే తగ్గిందని, కార్పొరేట్ పన్ను షేర్ గత పదేళ్లలో 7 శాతం తగ్గిందని వివరించారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ కారణంగా ఆర్థిక వ్యవస్థలో తయారీ రంగం వాటా 50 సంవత్సరాలలో కనిష్టంగా 13 శాతానికి పడిపోయిందని, ఆ పరిస్థితిలో కొద్ది ఉద్యోగాలు ఎక్కడి నుంచి వస్తాయని రాహుల్ ప్రశ్నించారు. భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త ఆలోచన అవసరమని, వ్యాపారాల కోసం కొత్త ఒప్పందాలు ముఖ్యమని, అందరికీ సమానావకాశాలు కల్పించినప్పుడే దేశ ఆర్థిక చక్రాలు ముందుకు వెళ్తాయని రాహుల్ తన ట్వీట్‌లో సూచించారు.

## ములుగు జిల్లాలో భారీ ఎన్ కౌంటర్

ములుగు జిల్లా ఏటూరునాగారంలో నేటి తెల్లవారుఝామున భారీ ఎన్ కౌంటర్ జరిగింది. చల్పాక సమీపంలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు హతమయ్యారు. తెలంగాణ గ్రే హౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. మృతుల్లో మావోయిస్టు కీలక నేత కమిటీ కార్యదర్శి బద్రు అలియాస్ పాపన్న ఉన్నట్లు సమాచారం. .ఆయనపై 20 లక్షల రివార్డ్ ఉంది.

.గతంలో ఇదే ప్రాంతంలో ఘటన కొన్నేళ్ల క్రితం ఏటూరునాగారంలోని చల్పాకలో ఒళ్లు గగ్గురు పొడ్చే ఘటన చోటు చేసుకుంది. పీపుల్స్ వారు.. మందుపాతరకు పోలీసులు జీపు ఎగిరిపడి%ి% పోలీసుల అవయవాలు.. చెట్లపై పడిన ఘటన ఇక్కడే చోటు చేసుకుంది. మళ్లీ ఇదే ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్ జరగడంతో.. ఆ ఘటన నేడు అందరూ గుర్తు చేసుకుంటున్నారు..

ఎన్ కౌంటర్ లో మృతి చెందిన వారి వివరాలు:1. కుర్సం మంగు ఏ భద్రు ఏ పాపన్న, 35 సంవత్సరాలు, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్. %ూజవీ%, సెక్రటరీ యెల్లందు %-% నర్సంపేట %ూజ,ాఖ%-47 రైఫిల్


.2. ఏగోళపు మల్లయ్య ఏ మధు, %ణఎజవీ% : 43 సంవత్సరాలు, , రామగిరి (%ఎ%), పెద్దపల్లి జిల్లా, తెలంగాణ. %ణఎజవీ%,కార్యదర్శి ఏటూరునాగారం మహదేవ్‌పూర్ %ూజ, ాఖ%-47 రైఫిల్,
3. ముస్సాకి దేవల్ ఏ కరుణాకర్, %ూజవీ%, 22 సంవత్సరాలు, తంబేల్బట్టి (%జ%),ఉసుర్ (%ఎ%), బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్. %+%3 రైఫిల్

4. ముస్సాకి జమున, %ూజవీ%, 23 సంవత్సరాలు , పొరోవాడ (%జ%), బైరామ్‌ఘర్

5. 9. జై సింగ్, పార్టీ సభ్యుడు, వయస్సు: 25 సంవత్సరాలు, ఇంద్రావతి ప్రాంతం, .303 రైఫిల్.

6.కిషోర్, పార్టీ సభ్యుడు, వయస్సు: 22 సంవత్సరాలు, %అ/శీ% పాంపాడ్ (%జ%), గంగులూరు %ూ%, బీజాపూర్జిల్లా, ఛత్తీస్‌గఢ్, ఇన్సాస్ రైఫిల్.

7.కామేష్, పార్టీ సభ్యుడు, వయస్సు: 23 సంవత్సరాలు, %అ/శీ% మలంపెంట (%జ%), ఉసూర్ %ూ%, బీజాపూర్జిల్లా, ఛత్తీస్‌గఢ్, %ాదీదీూ% గన్.



# కేజిఎఫ్ తరహాలో డిబిఎల్ మట్టి రవాణా..!

**రెచ్చిపోతున్న మట్టి మాఫియా**
**వరుసగా మట్టి టిప్పర్లు బోల్తా..వాహన'దారులు' బెంబేలు!**
**చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న యంత్రాంగం**
**చోద్యం చూస్తున్న నియంత్రణ శాఖల అధికారులు**







**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 01(అక్షరం న్యూస్):**
గత కొన్ని రోజుల నుండి హుస్నాబాద్ నుంచి డిబిఎల్ కంపెనీ తీస్తున్న మట్టి అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. మట్టితో నిరంతరం టిప్పర్లు భీమదేవరపల్లి మండలం నుంచి వెళ్తూ దడ పుట్టిస్తున్నాయి. అతివేగంతో టిప్పర్లు నడుస్తుండడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిండుగా మట్టి, అధిక లోడుతో, అతి వేగంగా వెళుతుండడంతో రోడ్డంతా దుమ్ముతో నిండి మట్టి కళ్ళలో పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మట్టి టిప్పర్ల కారణంగా ఏ క్షణం ఏ ప్రమాదం ముంచుకొస్తుందోననే భయంతో కాలం గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని పాదాచారులు, వాహనదారులు వాపోతున్నారు. అక్రమార్కులు మట్టిని తరలించడంతో రూ. కోట్లు ఖర్చు చేసి నిర్మించిన తారు రోడ్డు ధ్వంసం అవుతుంది. డ్రైవర్లు అత్యుత్సాహంతో, అజాగ్రత్తతో టిప్పర్లు నడపడంతో టిప్పర్ బోల్తా పడిన సందర్భాలు సైతం ఉన్నాయి. ఇటీవల కాలంలో భీమదేవరపల్లి క్రాస్ వద్ద మట్టి టిప్పర్ బోల్తా పడటంతో పెద్ద ప్రమాదమే తప్పింది. మండలంలోని రాంనగర్ గ్రామంలో మట్టి టిప్పర్ ఏకంగా కల్వర్టులోకే దూసుకెళ్లింది. ఇలా తరచూ ప్రమాదాలు జరుగుతున్న, అక్రమ మట్టి తరలింపును అడ్డుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఓవర్ లోడ్ వాహనాలను హైవేపై నియంత్రించాలని సిపిఐ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన అధికార యంత్రాంగం, నియంత్రణ శాఖల అధికారుల్లో చలనం లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు. అసలు ఈ మట్టి రవాణాకు, టిప్పర్లకు అనుమతులు ఉన్నాయా.. లేక అధికారుల అండదండలతో నడుస్తుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు మట్టి టిప్పర్లను ఆపి వాటిని తనిఖీ చేసిన అధికారి కరువయ్యాడు. రోజు వందల టిప్పర్లు మట్టిని తరలిస్తున్నారంటే ఈ లెక్కన రోజుకు లక్షల్లో అక్రమ సంపాదన మట్టి మాఫియా జేబుల్లోకి చేరుతోందని చెప్పొచ్చు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి అక్రమ మట్టి తరలింపును అడ్డుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

# ఏజెన్సీ ఎస్సీలకు హక్కులు కల్పించాలి

**రైతు లేనిదే రాజ్యం లేదు**
**రైతు క్షేమమే - దేశ క్షేమం**
**అన్నం పెట్టే రైతన్నలను ఆదుకోవాలి**
**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 1: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
తాతల తండ్రుల కాలం నుండి ఏజెన్సీ 5వ షెడ్యూల్డు ప్రాంతాల్లో ఎస్టీలతో మమేకమై నివసిస్తున్న ఎస్సీలకు ఏజెన్సీ పై హక్కులు కల్పించాలని, వారు సాగు చేసుకుంటున్న పోడు భూములకు, సాగుభూములకు హక్కు పత్రాలు ఇప్పించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ కోరారు. ఆదివారం తెలంగాణ రైతు సంక్షేమ సమితి చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సూర్య కిరణ్ అధ్యక్షతన నిర్వహించిన రైతు సంక్షేమ సమితి 5వ వార్షికోత్సవ సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. రైతు లేనిదే రాజ్యం లేదు, రైతు క్షేమమే దేశ క్షేమం, పాలకుల నిర్లక్ష్యం వల్ల దేశానికి అన్నం పెట్టే రైతన్న జీవితాలు దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయని, అన్నదాతలను ఆదుకోవాలని, అనే తలంపుతో తెలంగాణ రైతు సంక్షేమ సమితి సంఘాన్ని స్థాపించి, రైతులకు అండగా ఉంటూ, రైతుల సమస్యలను పరిష్కరించాలని పోరాటం చేస్తూ ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు తమ వంతు సహాయం అందిస్తున్న జస్టిస్ చంద్రకుమార్ ని అభినందించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ దళితుల సమస్యలు వివరించారు. ఏజెన్సీ 5 వ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నివసిస్తున్న దళితులకు పుట్టిన భూమిపై హక్కులు లేక రాజకీయ రిజర్వేషన్ లేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధికి నోచుకోక దయ పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన చెందారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 14,19,21 ద్వారా దేశంలో పుట్టిన ప్రతి పౌరునికి జీవించే కల్పించిందని , వారికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఉండడానికి ఇల్లు, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, విద్య, వైద్యం మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించాలని రాజ్యాంగం చెబుతోందని తెలిపారు. ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది పాలకులు మారుతున్న కూడా వారి జీవన పరిస్థితి మారడం లేదని గుర్తు చేశారు. జస్టిస్ చంద్రకుమార్ నేతృత్వంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతు సంక్షేమ సమితి అండగా నిలవాలని వారికి ప్రత్యామ్నాయం చూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, కవి రచయిత ఏలేశ్వరం వెంకటేష్ , సామాజిక ఉద్యమకారులు ఉమా మహేశ్వర రావు, ఎరుకల రాజన్న, దుర్గం లింగయ్య, రాష్ట్రంలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు, వివిధ జిల్లాల ప్రజా సంఘాల నాయకులు, రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం తనవంతు కృషిచేస్తా

**-ఆటలను బహుమతుల కోసం కాకుండా ఇష్టంతో ఆడుకుంటాం ..**
**-సంపూర్ణ ఆరోగ్యమే మహాభాగ్యం...**
**-2కే రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్..**





**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్త గూడెం/డిసెంబర్ 1/అక్షరం న్యూస్ :**
రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాల సందర్భంగా మొదటి రోజు ఆదివారం (డిసెంబర్ 1న) కొత్తగూడెంలోని ఇల్లందు క్రాస్ రోడ్ నుంచి రామచంద్ర డిగ్రీ కళాశాల వరకు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఉత్సాహంగా సాగిన 2కే రన్ లో కలెక్టర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, నాయకులు, విద్యార్థులు, వాకర్స్, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ.. ఆటలను ఎదో బహుమతులు కోసమని కాకుండా మనం ఎంతో ఇష్టంతో ఆడుకుంటామని అన్నారు. నాకు బాల్యంలో ఆటల పట్ల అమితాసక్తి ఉండేదని చెప్పారు. ప్రజలకు,యువకులు, విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకే ఈ 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని, శ్రద్ధ వహించాలని, ఇలాంటి రన్స్ పెట్టడం వల్ల ముఖ్యంగా యువత, వయోవృద్ధులకు అత్యంత సహాయకరంగా ఉంటుందనన్నారు. ప్రతీ ఒక్కరికి ఉదయం పూట నడక, రన్నింగ్ లాంటివి అవసరమని అన్నారు. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ 2కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ పరంధామ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, నాగ సీతారాములు, వివిధ అసోసియేషన్ల సభ్యులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలపై వ్యాసరచన పోటీలు



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 01 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థులకు మండలస్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్ తెలిపారు అనంతరం పోటీలలో గెలుపుందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు పెద్దపల్లి మండల విద్యావనరుల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అప్పన్నపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ బాలసాని వెంకటేశం సుందరగిరి శ్రీనివాస్ శ్రీలత తిరుపతి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన అవసరం

**–జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి....**





**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/డిసెంబర్1/అక్షరం న్యూస్ :**
ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు అందరు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగ ఆదివారం ఓల్డ్ డిపో కొత్తగూడెం నుండి భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ వరకు ర్యాలీను జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పాటించాలని తెలిపారు. యుక్త వయసు వారు సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ మహమ్మారి బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఎయిడ్స్ సోకిన వారిని చులకనగ చూడవద్దని, వారి పట్ల వివక్ష చూపరాధని తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన అవసరం అని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ఏమైన అనుమానం ఉన్నట్లయితే తక్షణమే పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ యువత చెడు మార్గాలను ఎంచుకొని హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడుతున్నారని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి ఉన్నవారితో సహజీవనం, కలిసి ఉండటం, కలిసి భుజించడం వలన వ్యాధి రాదని, రక్త మార్పిడి, సూదులు, లైంగిక సంబంధాల వల్ల వ్యాధి సోకుతుందని తెలిపారు. డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఎల్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ఈ వ్యాధి పట్ల విద్యార్థులకు కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ న్యాయవాది మెండు రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జనకు తరలిన గోదావరిఖని శ్రేణులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
హైదరాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో ఆదివారం జరుగుతున్న 'మాలల సింహగర్జన' మహాసభకు గోదావరిఖని నుండి పార్టీలకతీతంగా మాల సంఘం నాయకులు, కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాల జాతి ఐక్యత కోసం, మాలల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న 'మాలల సింహగర్జన' మహాసభకు పెద్దపల్లి జిల్లా నుండి 60 ప్రైవేటు బస్సులు, కార్లు తదితర వాహనాలలో సుమారు ఐదు వేల మంది తరలివెళ్తున్నట్లు తెలిపారు. గోదావరిఖని నుండి 18 బస్సులు, కార్లలో పార్టీలకతీతంగా సుమారు మూడు వేల మంది హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ముందుగా స్థానిక చౌరస్తాలో పలు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా బాధ్యులు బద్దం డేనియల్ ఆధ్వర్యంలో తరలివెళ్లిన వారిలో కన్వీనర్ మద్దెల శ్రీనివాస్, మాల సంఘం నాయకులు గుమ్మడి కుమారస్వామి, దేవ వెంకటేశం, గడ్డం నారాయణ, దొంత శ్రీనివాస్, జేవి రాజు, కత్తెరమల్ల రమేష్, బొమ్మక వెంకటేశ్వర్లు, పిట్టల వెంకటి, కొండ కుమార్, సోగాల వెంకటి, కడమండ శ్రీహరి, ఎరుకల నాగరాజు, శ్రీహరి, మాలెం మధు, మల్లెపల్లి నాగేష్, ఎరుకల లక్ష్మణ్ రావు, సంకె అశోక్, గొడిసెల భీమ్ సేన్, దేవి లక్ష్మీనర్సయ్య, నూకల మొండి, దావు రమేష్, నీరటి శ్రీనివాస్, కారం వినయ్, నారమళ్ళ రమేష్, అందుగుల లింగయ్య, గడ్డం శేఖర్, నంది నరేష్, కొడిపెల్లి రాజబాబు తదితరులున్నారు.

## యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

**అఖిల భారత యాదవ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు సిద్ది రాజ్ యాదవ్**



**కొడకండ్ల,డిసెంబర్01(అక్షరం న్యూస్):**
జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో అఖిల భారత యాదవ సంఘం సమావేశం దూదిమెట్ల యాకేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దూదిమెట్ల యాకేష్ యాదవ్ మాట్లాడుతూ అఖిల భారత యాదవ సంఘం బలో పేతానికి యాదవులు ఆర్థికంగా, సామాజికంగా,రాజకీయాల కతీతంగా ఎదగాలని యాదవులు అందరూ ఐక్యతతో ఒక్క తాటిపైకి వచ్చి మన హక్కుల కోసం, జనాభా ప్రాతిపదికన మన వాటా మనకు రావాలని అది ఐక్యతతోనే సాధ్యపడుతుందని అన్నారు.పెద్ద ఎత్తున కొడకండ్ల మండల కేంద్రంలో యాదవ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాదవుల సభకు ముఖ్య అతిధిగా హాజరైన అఖిలభారత యాదవ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు సిద్ది రాజ్ యాదవ్ మాట్లాడుతూ ఐక్యతతో మన హక్కులను,మన జనాభా ప్రాతిపదికన మనకు రావాల్సిన పదవులు మరియు అన్ని రంగాల్లో మన యాదవులు అభివృద్ధి చెందాలని గవర్నమెంట్ నుంచి వచ్చే సబ్సిడీలు గొర్రెలకు,మేకలకు మందుల పంపిణీ జరగాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిద్దిరాజ్ యాదవ్,చిలువేరు కృష్ణమూర్తి,తోటకూర పాండు కృష్ణ,దూదిమెట్ల యాకేష్ యాదవ్, జిట్టబోయిన సోమన్న,కోట లింగన్న,మల్లికార్జున్,లింగయ్య యాదవ్ కోట వెంకటరత్నం, కుమార్,కనకయ్య,మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

## విధుల్లో చురుకుతనం చూయించాలి

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 01 అక్షరం న్యూస్:
విధుల్లో చురుకుతనం చూపించాలి అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. ఇటీవల శిక్షణ పూర్తి చేసుకొని ఆదివారం రోజున కమాన్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన కానిస్టేబుళ్లు ముత్తె ప్రకాష్ కందుకూరి వంశీకృష్ణ ,జొన్న రాజేష్ కుమార్, నర్మెటి వినోద్, కల్లేపల్లి శ్రీనాథ్, షేర్ల సరిత, బంగారు సంగీత, ఎలుకపల్లి జాహ్నవి లు ఎస్సై కొట్టే ప్రసాద్ కు విధుల్లో జాయినింగ్ లెటర్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై అధికారుల సూచనలు సలహాలు తప్పకుండా పాటించాలని అన్నారు. క్రైమ్ జరిగిన చోట తప్పకుండా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై కలుపుగోలుగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా ప్రతిక్షణం అలర్ట్ గా ఉండాలని అన్నారు. వీటితోపాటు ఏఎస్ఐ ఖలీల్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ బాపన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఎకరానికి సాగు నీరు అందేలా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి

**రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**-రికార్డు స్థాయిలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి**
**-సన్న రకం ధాన్యం 2800 కంటే తక్కువ ధరకు ప్రైవేట్‌లో అమ్మకుండా చర్యలు**
**-లక్ష మందితో డిసెంబర్ 4న పెద్దపల్లి లో బహిరంగ సభ**
**-10 నెలల కాలంలో 50 వేల పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం**
**లిలితక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగు నీరు అందే ప్రాజెక్టు చేపట్టాలి**
**-ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులు, పౌరసరఫరాల విభాగం పై సమీక్ష నిర్వహించిన మంత్రి ఉత్తమ్**



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -01 అక్షరం న్యూస్‌బీ

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ హెలిపాడ్ వద్దకు చేరుకున్న మంత్రుల బృందానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పుష్ప గుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ధాన్యం కొనుగోలు పై అధికారుల తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు, కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు

**మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ,**

స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని మంత్రి తెలిపారు. గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు. రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తి కరంగా ఉందని అన్నారు. డిసెంబర్ 4న సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులు/ ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలని, వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100% ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా కొనుగోలు చేయాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాలని అన్నారు. రాబోయే సంవత్సరంలో రేషన్ లో సన్న బియ్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి సూచించారప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని అన్నారు. సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. తక్కువ ఖర్చుతో రైతులకు సాగు నీరు అందించే పనులు ప్రాధాన్యతతో చేపట్టాలని మంత్రి ఉత్తమ్ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. సమృద్ధిగా నీరు అందుబాటులో ఉంటూ, కాస్ట్ బెనిఫిట్ నిష్పత్తి సానుకూలంగా ఉన్న పనులను సంబంధిత ఎమ్మెల్యే లతో కలిసి సమన్వయం చేసుకుంటూ ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు.రోళ్ళ వాగు ప్రాజెక్టు సంబంధించి అటవీ భూముల సేకరణ ప్రక్రియ నీటి పారుదల శాఖ భూ సేకరణ, ఆర్ %ఃc% ఆర్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన అధికారితో సమన్వయం చేస్తూ పూర్తి చేయాలని అన్నారు. రోళ్ళ వాగు పై క్షేత్రస్థాయి నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. మన రాష్ట్రంలో ప్రస్తుత ప్రాజెక్టులలో సాగు నీరు ఎంత ఉంది, యాసంగి పంటకు ఎంత విడుదల చేస్తాం అనే అంశంపై సమగ్ర ప్రణాళిక తయారు చేసి రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు సంబంధించి భూ సేకరణ కోసం అవసరమైన నిధులు వెంటనే విడుదల చేస్తామని, గౌరవెల్లి కాల్వ పనులు త్వరగా చేపట్టేలా స్థానిక రైతులతో మాట్లాడి కోర్టు కేసు విత్ డ్రా చేయించాలని మంత్రి ప్రజాప్రతినిధులను కోరారు. పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లు 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు కాల్వల ఆపరేషన్, నిర్వహణ కు నిధులు కేటాయించలేదని, ప్రస్తుతం కాల్వల మరమ్మత్తు పనులు అవసరమైన చేపట్టి పూర్తి చేస్తామని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం 95 శాతం పూర్తయిందని, డిసెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నుంచి రైతులకు సాగు నీరు అందించాలని మంత్రి సూచించారు.



పాలకుర్తి ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలు, నీటి కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న చెరువుల మరమ్మత్తు పనులు ప్రతిపాదనలు తయారు చేయాలని, వచ్చే వానకాలం నాటికి ఆ చెరువులను బాగు చేయాలని మంత్రి ఉత్తమ ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని , గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని అన్నారు. వరదల సమయంలో మరమ్మత్తుకు గురైన చెరువులను బాగు చేయాలని, జిల్లాలో ఉన్న చిన్న లిఫ్టుల నిర్వహణ నిధులు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. పోతారం ఎత్తిపోతలకు పథకం, భీం ఘనపూర్ ఎత్తిపోతల పథకం పనుల ప్రతిపాదనలు అందజేయాలని అన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని అన్నారు. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్, ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. మెస్ చార్జీల బిల్లులను గ్రీన్ చానేళ్ళ ద్వారా సరఫరా చేస్తామని అన్నారు. గౌరవెల్లి గండేపల్లి ప్రాజెక్టులను లింక్ చేసి సమాంతరంగా నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి బండ్ నిర్మాణం చివరి దశలో ఉందని, కాలువల పనులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలని, భూ సేకరణ పై ఎటువంటి కోర్టు నిబంధనల లేనందున ముందుగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులు, మలక్ పేట రిజర్వాయర్ కాలువ, అప్పర్ మానేరు పనులు ప్రాధాన్యత అందించాలని కోరారు.అనంతరం మంత్రుల బృందం సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పాల్గొనే యువ శక్తి సభా స్థలిని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి ముఖ్య మంత్రి సభ నిర్వహణ, సాగునీటి ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు, సన్న రకం వడ్లకు బోనస్ వంటి అంశాల పై తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జె.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ , రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల హక్కులను స్వేచ్ఛగా అనుభవించేలా చూద్దాం

## జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా'జి. అన్న ప్రసన్నకుమారి

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 01 అక్షరం న్యూస్**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నుండి స్థానిక మండల ప్రజా పరిషత్ అధికారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. జి.అన్న ప్రసన్నకుమారి జెండా ఊపి ప్రారంభించారు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ నుండి జిల్లా సివిల్ జూనియర్ జడ్జి శ్రీమతి మంజుల పాల్గొన్నారు ఇందులో భాగంగా ఆర్ అండ్ బిగెస్ట్ హౌస్ వద్ద మానవహారం నిర్వహించారు ర్యాలీ అనంతరం మండల ప్రజా పరిషత్ అధికారి కార్యాలయం నందు సమావేశంను నిర్వహించారు ఈ సమావేశంలో ట్రాన్స్ జెండర్స్ మరియు సెక్స్ వర్కర్స్ మాట్లాడుతూ సిజేరియన్ చేయటంలో ఆసుపత్రులలో వివక్ష చూపుతున్నారని అలా కాకుండా సాధారణ వారిగా గుర్తించి వైద్యం అందించగలరని కోరారు అలాగే ఎయిడ్స్ వ్యాధికి గురైన వారు మాట్లాడుతూ వారి అభిప్రాయాలను తెలియజేస్తూ ఏ.ఆర్. టీ. మందులు వాడుతూ సాధారణ జీవితాన్ని కొనసాగించ వచ్చును అని తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్ శ్రీ కావేటి రాజగోపాల్ గారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు మరియు సిబ్బందికి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాది గ్రస్తులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం 13773 టెస్టులు నిర్వహించగా 51 కేసులు నిర్ధారణ అయినవి అన్నారు 1774 మంది వ్యాధి గ్రస్తులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి రామగుండంలో గల ఏ ఆర్ టి సెంటర్ లో మందులు వాడుతూ సాదారణ జీవనాన్ని గడుపుతున్నారు ఈ సంవత్సరం థీమ్ గా హక్కుల మార్గాన్ని అనుసరించండి అంటే అందరికి వుండే హక్కుల లాగే వారికి హక్కులు వుంటాయని ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల హక్కులను స్వేచ్ఛగా అనుభవించేలా చూద్దాం అని అన్నారు సంఘటితంగా ఉండి చేయి చేయి కలుపుదాం హెచ్. ఐ. వి, ఎయిడ్స్ వ్యాప్తిని నివారిద్దాం ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని



అన్నారు తదనంతరం కళా బృందాలు గేయాలను ఆలపించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెచ్. ఐ.వి ఎయిడ్స్ నియంత్రణలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు మరియు వాలంటీర్స్ కు ప్రశంసా పత్రాలు మరియు జ్ఞాపికలు అందజేశారు ఈకార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. కె. వి.సుధాకర్ రెడ్డి డా.ఆర్. రాజమౌళి డా.వాణీశ్రీ జిల్లా ఆసుపత్రి ఆర్. ఎమ్. ఒ డా. రవిందర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ వేంకటేశ్వర్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్ శ్రీ కావేటి రాజగోపాల్ ఎన్.జి.ఒలు అయిన పద్మపాణి లింక్ వర్కర్స్ ప్రోగ్రామ్ సభ్యులు వై.ఆర్.జి. ఆక్సిలేరేట్ సభ్యులు కరీంనగర్ ఆశాజ్యోతి పాజిటివ్ పీపుల్ నెట్ వర్క్ సభ్యులు ఎంఈఓ శ్రీ సురేందర్ జిల్లా ఆసుపత్రి వైద్య అధికారులు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రాఘవాపూర్ రాగినేడు వైద్య సిబ్బంది ఆర్ బి ఎస్ కె సిబ్బంది ఐసిటిసి.సిబ్బంది ఎ.ఆర్.టి సిబ్బంది సూపర్వైజర్ శ్రీనివాస్ కౌన్సిలర్ శంకర్ రవి పాల్గొన్నారు

# లిబరేషన్ జన సభను విజయవంతం చేయండి

## సిపిఐఎంఎల్ లిబరేషన్ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య

**కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉదృతం చేస్తాం**

**కొడకండ్ల,డిసెంబర్01(అక్షరం న్యూస్):**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా ప్రజా వ్యతిరేక విధానాలను ముమ్మరం చేస్తున్న తరుణంలో ప్రజా పోరాటా లను ఉధృతం చేసి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండ గట్టేందుకు డిసెంబర్ 06 వ తారీఖున వరంగల్ నగరంలో జరుగుతున్న సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో జనసభను నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య తెలిపారు. ఆదివారం రోజున కొడకండ్ల మండల కేంద్రంలో జన సభకు సంబంధించిన కరపత్రం ఆవి ష్కరణ ఆ పార్టీ జిల్లా నాయకుల తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదని ఆదాయ మార్గాల మీద ఉన్న శ్రద్ధ ప్రజల జీవితాలను బాగు చేయాలనే ధోరణి పాలకులకు పట్టనట్లు వ్యవ హరిస్తున్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలను అమలు చేస్తూ అణగారిన వర్గాల మీద భారాలు మోపుతున్నారన్నారు.ఫాసిస్టు విధానాలతో దేశం అలకల్లోలం అవుతున్న నరేంద్ర మోడీ పట్టనట్లు వ్యవహరిస్తున్న ధోరణి సరైంది కాదని ఆయన అన్నారు.ఒకపక్క దేశంలో హక్కుల కోసం కొట్లాడు తున్న కార్యకర్తలను జైల్లో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ లు అమలు చేయడంలో తాత్సారం ఎందుకని ప్రశ్నించారు. వరంగల్ నగరంలో జరుగుతున్న లిబరేషన్ జన సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.ఈ జన సభకు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ దీపాంకర్ భట్టాచార్య,బీహార్ నుండి ఎంపికైన ఎంపీలు కేంద్ర కమిటీ సభ్యులు, తదితర కమ్యూనిస్టు నేతలు హాజరవు తున్న ఈ సభకు ప్రజలు,ప్రజా స్వామిక వాదులు,విద్యార్థులు, మేధావులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జీడి సోమయ్య,కొనకటి కళింగ రాజు,గాయాల బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ బ్లడ్ మోటివేటర్ అవార్డు అందుకు న్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు. జమీల్ అహ్మద్




**కామారెడ్డి జిల్లా/కామారెడ్డి-ఎల్లారెడ్డి/డిసెం బర్1అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డినియోజకర్గంలోని తాడ్వాయి మండలకేంద్రం సంగోజివా డి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నరక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డివిజన్ సెక్రెటరీ ఎల్లారెడ్డిపట్టణానికిచెంది న జమీల్ అహ్మద్ ఉత్తమబ్లడ్ మోటివేటర్ అవార్డునుఅందుకున్నారుఆదివారం ప్రపం చ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొ ని జిల్లాఎయిడ్స్ నియంత్రణనివారణసంస్థ ఆధ్వర్యంలోజిల్లాకలెక్టర్ కార్యాలయంలోని ర్వహించినకార్యక్రమంలోజిల్లాఅడిషనల్ క లెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తనచేతులమీదుగా ఆ యనకు అవార్డును అందజేశారుఈసంద ర్భంగావారుమాట్లాడుతూఉపాధ్యాయ వృ త్తిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాణిస్తూ సామాజిక సేవలోభాగంగాప్రతిమూడు నెల లకు ఒకసారి రక్తదానంచేస్తూ ఇప్పటి వర కు27సార్లు రక్తదానంచేశారని గుర్తుచేశారు తలసేమియా వ్యాధితోబాధపడుతున్న చి న్నారులకు కావలసిన రక్తాన్ని అందించడం కోసం నిర్వహిస్తున్నరక్తదాన శిబిరాలకు కూ డా తనవంతు సహాయ సహకారాలనుఅం దిస్తున్న జమీల్ అహ్మద్ సేవలు అభినంద నీయమని ఆయనకు స్ఫూర్తిగాతీసుకొని మరింత మంది ఉద్యోగులు ముందుకు రా వాలని పిలుపునిచ్చారు అవార్డు అందుకు న్న జమీల్ అహ్మద్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ దీనికిసహకరించిన అధికారులకుతో టి మిత్రులందరికీ కృతజ్ఞతలుతెలిపారుఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సమన్వయకర్త ఐ విఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు వైద్యకళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఫరీదా బేగం తదితరులు పాల్గొన్నారు

## నాణ్యత, శుభ్రత లేని నాసిరకం పదార్థాలు, పాడైన కూరగాయలతో వంటలు

**-ఫుడ్ సేఫ్టీ పై అధికారులు దృష్టి సారించి, విస్తృత తనిఖీలు చేయాలి**
**-రాష్ట్రంలో చాలా చోట్ల కలుషిత ఆహారం తిని అస్వస్థత గురవుతున్న విద్యార్థులు**
**-పాఠశాలల్లో ప్రిన్సిపాళ్లను,హాస్టల్లో వార్డెన్ లను విద్యార్థుల ఆహార భద్రతపై బాధ్యులను చేయాలి**
**-ఆసిఫాబాద్ జిల్లా లో ఆహారం వికటించి చనిపోయిన విద్యార్థి కి ప్రభుత్వం తరుపున నష్ట పరిహారం చెల్లించాలి**
**-ఎన్ హెచ్ ఆర్ సి ఓడేటి చంద్రశేఖర్ రెడ్డి విజ్ఞప్తి**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 01 అక్షరం న్యూస్:**

పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం అమలులో మరియు గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థుల ఆహార భద్రతపై తనిఖీ అధికారులు దృష్టి సారించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ సభ్యులు ఓడే టీ చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్కారు ఆధీనంలో నడిచే హాస్టళ్ళు, గురుకులాలలో ఆహార భద్రతను పట్టించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో అనేక చోట్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని, ఫుడ్ పాయిజన్ వల్ల ఆస్పత్రుల పాలవుతున్నారని ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ మధ్యకాలంలో నారాయణపేట జిల్లా మాగనూరు బడిలో అలాగే ఆసిఫాబాద్ జిల్లా లోమధ్యాహ్న భోజనం వికటించి రెండుసార్లు విద్యార్థులు అస్వస్థతకు గురైన చనిపోవడం జరిగింది. బంగారు భవిష్యత్తు ఉన్న పిల్లలు కేవలం ఆహారం వికటించి చనిపోయిన ప్రభుత్వం కేవలం ఒక కమిటీ నీ నియమించి చేతులు దులుపుకొంది కానీ ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అపరిశుభ్ర వాతావరణంలో నాసిరకం పదార్థాలు, పాడైన కూరగాయలతో వంటలు చేయడం వల్లే ఇలాంటి సంఘటనలు ఉద్భవిస్తున్నాయని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. హాస్టళ్ళు, గురుకులాలు, మరియు పాఠశాలలో పెట్టే మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన విషయాలపై జిల్లా కలెక్టర్లు తరచుగా తనిఖీ చేయాలనే ప్రభుత్వం ఆదేశాలు ఉన్నప్పటికీ వారు సక్రమంగా తనిఖీ చేయలేకపోవడం వల్లనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని ఆయన అన్నారు. నిజానికి హాస్టల్లు, గురుకులాలలో పెట్టే ఆహారాన్ని వార్డెన్లు, ప్రిన్సిపాల్ లు ముందుగా తిని రుచి చూసిన తరువాతే విద్యార్థులకు వడ్డించాలి అలాగే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రుచి చూసి విద్యార్థులకు పెట్టించాలి కానీ ఇలాంటి తనిఖీలు ఎక్కడ జరగడం లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు నాణ్యత, శుభ్రత లేని ఆహార పదార్థాలను అందిస్తున్న యాజమాన్యాలపై ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ) అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## నవంబర్ నెలలో 99శాతం బొగ్గు ఉత్పత్తి

**- ఆర్జీ- 3 జీఎం సుధాకరరావు**




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 01 అక్షరం న్యూస్:

నవంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుధాకరరావు ఆదివారం తెలియజేశారు. ఆర్జీ-3 ఏరియాకు నిర్దేశించిన 5.68 లక్షల టన్నుల లక్ష్యానికిగాను, 5.62 లక్షల టన్నులు 99శాతం బొగ్గు ఉత్పత్తితోపాటు నిర్దేశించిన 43.10 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి మట్టి వెలికి తీత లక్ష్యానికిగాను, 40.25 లక్షల క్యూబిక్ మీటర్లతో 93శాతం వెలికి తీయడం జరిగిందని, 6.44 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందన్నారు. గనులవారిగా ఉత్పత్తి వివరాలిలా ఉన్నాయి. ఓసిపి-1 గనికి నిర్దేశించిన 3.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.54 లక్షల టన్నులు అనగా 78 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.08 లక్షల టన్నులు అనగా 128 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## అలరించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 01 అక్షరం న్యూస్:**

ఒకే చోట అలనాడు కలసి చదువుకున్న విద్యార్థులు మళ్ళీ ఆదివారం ఒకే చోట కలిసి మాట ముచ్చట నిర్వహించుకున్న వైనం ఇది. అలనాటి జ్ఞాపకాలు అలనాటి ఉపాధ్యాయుల ముచ్చట్లు అలనాటి చేసినటువంటి పనులు ముచ్చట్లలో లీనమైన విద్యార్థులు. వివరాలకు వెళితే

కమాన్‌పూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 1993-98 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుదీర్ఘకాలం తర్వాత తమ సహచర విద్యార్థులను కలుసుకున్న వారంతా ఒకరి యోగక్షేమాలు మరొకరు కనుక్కొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాల విద్యాభ్యాసంలో తమ మద్రాస్ స్మృతులను మరో మారు వేసుకున్నార. ఆట-పాటలు, సాంస్కృతి కార్యక్రమాలతో అని మర్చిపోయి సందడి చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతుగా చేతనివ్వడానికి తీర్మానించుకున్నారు. భవిష్యత్తులో మరోసారి ఆత్మీయ సమ్మేళన నిర్వహించాలని ఆకాంక్షించారు. వీడలేమంటూ విడిపోమంటూ ఆత్మీయంగా వీడ్కోలు తీసుకున్నారు.



# లక్ష మందితో డిసెంబర్ 4న పెద్దపల్లిలో బహిరంగ సభ

### ....రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### ప్రైవేట్ రంగంలో వేలకోట్ల పెట్టుబడులు సాధిస్తూ యువత ఉపాధి కల్పించేలా కృషి

### ముఖ్యమంత్రి సభా స్థలిని పరిశీలించి ఏర్పాట్లపై పత్రికా సమావేశం నిర్వహించిన మంత్రి ఉత్తమ్



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -01 అక్షరం న్యూస్**

డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రంగంపల్లి సబ్ స్టేషన్ వద్ద లక్ష మందితో యువ శక్తి బహిరంగ సభ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని, ఇందులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పాల్గొంటారని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఆదివారం పెద్దపల్లి మండలం రంగంపల్లి సబ్స్టేషన్ వద్ద ముఖ్యమంత్రి సభాస్థలి ప్రాంగణాన్ని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ వంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాత్రికేయులతో లిమంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి 2023 ఎన్నికలలో తెలంగాణ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని, డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, గత సంవత్సర కాలంలో తెలంగాణ రైతులు ఎస్సీలు ఎస్టీలు, అణగారిన వర్గాలు, మహిళల మేలు కొరకు ప్రభుత్వం పని చేసిందని అన్నారు. యువతకు ఉపాధి వేగవంతంగా కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. డిసెంబర్ 4న పెద్దపల్లి వేదికగా యువశక్తి కార్యక్రమం పేరుతో బహిరంగ సభ నిర్వహించి గ్రూప్ 4 అభ్యర్థులు, ఇతర పరీక్షలలో ఎంపికై ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామని అన్నారు. ప్రభుత్వంలో పోలీసులు టీచర్లు ఇంజనీర్ గ్రూప్ 1, గ్రూప్ 4 వదలవు అన్ని విభాగాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తున్నామని, అదే కాకుండా ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ, టాస్క్ సెంటర్ వంటివి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, వీటి ద్వారా ఏర్పాటయ్యే ఐటి, ఫార్మా, మొదలగు రంగాలలో వచ్చే పరిశ్రమలో స్థానిక యువతకు ఉపాధి అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధి 10 లక్షలకు పెంపు, గృహజ్యోతి కింద 24 యూనిట్లో ఉచిత విద్యుత్తు, సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి బోనస్ ప్రకటించడంతో ప్రైవేట్ లో అధిక ధరకు సన్న రకాల అమ్ముడు పోతున్నాయని అన్నారు. 40 లక్షల మంది రైతులకు దాదాపు 35 నుంచి 40 వేల కోట్ల ఆదాయం రానుందని అన్నారు. రైతు రుణమాఫీ కింద 4 విడత లలో 24 లక్షల మంది రైతులకు 22 వేలకోట్ల రుణమాఫీ చేశామని అన్నారు. రైతు బీమా పథకం కొనసాగిస్తున్నామని, పంటల బీమా పథకాన్ని సైతం ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్నందున డిసెంబర్ 4న జరిగే సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి నిన్న ప్రభుత్వం 2740 కోట్లు విడుదల చేసి మరో మూడు లక్షల రైతులకు రుణమాఫీ పూర్తి చేసిందని అన్నారు. గత ప్రభుత్వం గ్రూప్ 1 నిర్వహించ లేకపోయిందని, ప్రతిపక్షాలు అనేక ఆటంకాలు సృష్టించిన ప్పటికీ విజయవంతంగా పరీక్షలు నిర్వహిరామని అన్నారు. డిసెంబర్ 4న జరిగే ముఖ్యమంత్రి సభకు పెద్ద ఎత్తున రైతులు, యువత మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని , స్థానిక ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ , రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించి ప్రతి గ్రామానికి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

**మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 01 అక్షరం న్యూస్:**

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించి ప్రతి గ్రామానికి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని మధ్యప్రదేశ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఐపీఎస్ పరికిపండ్ల నరహరి అన్నారు. ఆదివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం భారత రాజ్యాంగం ఆమోదం ఆత్మ గౌరవ సభ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరికి పండ్ల నరహరి పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు. తన వంతుగా 100 విగ్రహాలను ఇస్తానని చెప్పారని ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని అన్నారు. జ్యోతిరావు పూలే అంబేద్కర్ ఆశయాలు ఒక లక్ష పుస్తకాలను ప్రచురించి ప్రతి గ్రామంలో పంచాలని అన్నారు తానే స్వయంగా లక్ష పుస్తకాలు ప్రచురించి ఇస్తానని చెప్పారు. భారత రాజ్యాంగం దళిత బహుజన ఆత్మగౌరవం గురించి వివరించడం జరిగింది రాజకీయ పార్టీలకతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అధ్యక్షత వహించిన బత్తుల శంకర్, కోఆర్డినేటర్ వరుణ్ కుమార్, బాపన్న, బొంకూరి మధు, నక్క శంకర్ కనుకుంట్ల బానే, కాంగ్రెస్ పార్టీ నుండి గాండ్ల మోహన్, పివి గౌడ్, బిజెపి పార్టీ నుండి మండల అధ్యక్షుడు మల్యారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్లో, ధాన్యం కొనుగోలు

### కేంద్రాల్లో కనీస ఏర్పాట్లు చేయాలి ...తెలంగాణ రైతు సంఘం



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)**

వైరా:- అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో, వ్యవసాయ మార్కెట్లో కనీస ఏర్పాట్లు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.ఆదివారం మధ్యాహ్నం వచ్చిన అకాల వర్షాలకు వైరా మార్కెట్లో ధాన్యం రైతులు ఇబ్బందులను తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వైరా వ్యవసాయ మార్కెట్లో వర్షం నీరు బయటకు వెళ్ళటానికి అవసరమైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల రేకుల షేడ్స్ పైన నుంచి వచ్చే వర్షం నీరు, మార్కెట్ ఆవరణ లో నీరు ధాన్యం రాసులు క్రింది నుండి ప్రవహించి ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని వైరా వ్యవసాయ మార్కెట్లో వర్షం నీరు బయటకు వెళ్ళటానికి అవసరమైన డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేయాలి అని డిమాండ్ చేశారు, కొన్ని కొనుగోలు కేంద్రాల్లో కనీస ఏర్పాట్లు లేవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట నాగేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ వడ్లమూడి మధు, రైతులు పాల్గొన్నారు.

## రహస్యంగా నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

### ఏడుగురు పందెం రాయుళ్ల అరెస్ట్ ...పరారిలో మరికొంత మంది

**13 పందెం కోళ్లు ,60 కత్తులు, 05 మొబైల్స్ మరియు 6530/- నగదు స్వాధీనం.**



**పెద్దపల్లి రూరల్ డిసెంబరు 1 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామ శివారు లో రహస్యంగా డబ్బులు పందెం గా పెట్టి లో కొంత మంది పందెం రాయుళ్లు పందెం కోళ్ల తో పందెలకు పాల్పడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది తో కలిసి ఆకస్మిక దాడి నిర్వహించి పందెం పెట్టుకొని కోడిపందాలు ఆడుతున్న ఏడుగురు నిందితులను పట్టుకోవడం జరిగింది వారి వద్ద నుండి 13 పందెం కోళ్లు ,60 కత్తులు, 05 మొబైల్స్ మరియు 6530/- నగదు స్వాధీనంచేసుకోవడం జరిగింది. తదుపరి విచారణ నిమిత్తం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. లిపరారీలో మరి కొంతమంది ఉన్నారు.

## దుర్గయ్యని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన..

### జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)**

పెద్ద మునగాల గ్రామ పంచాయితీలో బన్నే దర్గయ్య ను పరామర్శించి కోంత ఆర్థిక సహాయం జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను అందించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ దర్గయ్య కు ప్రమాదవశాత్తూ మోకాలికి ఫ్రాక్చర్ అయిందని అధైర్య పడవద్దు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మరికంటి ఎల్లయ్య, బంటు, అర్జున్, దేగల కిరణ్, నరేష్, వెంకన్న, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్ )డిసెంబరు 01:**

అమావాస్య సందర్భంగా మండల కేంద్రంలోని కంచనపల్లి రోడ్డు పక్కన ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మహాన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంను రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యుడు పోకల శివకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నాయకులు తుమ్మలపల్లి సోమేశ్వర్, గందె లిరిల్ కుమార్, బచ్చు శ్రీనివాస్, దుద్దిల్ల రాజేందర్. మంచూరి అశోక్, బచ్చు శ్రీనివాస్, గందె రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## ఏటీఎం చోరీకి యత్నించిన ఇద్దరు ఆంధ్ర ప్రదేశ్ దొంగల అరెస్ట్

**జ్యోతి నగర్ డిసెంబరు1 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

నవంబర్ 26 రాత్రి తెల్లవారుజామున ఎన్టిపిసి లోని యాక్సిస్ బ్యాంక్ ఎటిఎం లో గుర్తుతెలియని దొంగలు ఏటీఎం ను పగలగొట్టి చోరీకి విఫల యత్నం చేశారు. ఈ విషయమై బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకునీ ఎన్టిపిసి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. తదుపరి ఎన్ టి పి సి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన టి ఉదయ్ కిరణ్ , గోదావరిఖని ఏసీపి ఎం రమేష్ సూచనల మేరకురామగుండం సిఐ శ్రీ టి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిందితులు తుమ్మల మధు తండ్రి పేరు రమేష్ నివాసం నందిగామ కృష్ణా జిల్లా ఆంధ్ర ప్రదేశ్, బండ్ల అబ్రహం తండ్రి పేరు జ్ఞానం నివాసం నందిగామ కృష్ణా జిల్లా ఆంధ్ర ప్రదేశ్ లను అత్యంత చాకచక్యంగా పట్టుకుని అరెస్ట్ చేశారు. లారీ తో సహా ఇనుప సుత్తి ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. దొంగలు సీసీ కెమెరాలకు దొరకకుండా వేసుకున్న , జర్కిన్సు, మంకీ క్యాప్ లు, మాస్కులు , బ్లౌజ్జులు, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ నిమిత్తం గౌరవ కోర్టు నందు హాజరు పరిచినారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లు టి. అంజయ్య జె.శ్రీనును, సిఐ అభినందించారు. కాగా ఎన్టిపిసి టౌన్షిప్ లో సీట్ టైప్ క్వార్టర్ లో జరిగిన దొంగతనం కేసులో నిందితులు ఇంకా అరెస్టు కాలేదు.


## పోలీసు కిష్టయ్య సేవలు మరువలేనివి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 01:**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోలీసు కిష్టయ్య చేసిన సేవలు మరువలేనివని ముదిరాజ్ మహాసభ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో పోలీసు కిష్టయ్య 15వ వర్ధంతి సందర్భంగా ముదిరాజ్ మ హాసభ నాయకులు ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు ముప్పిడి మలేష్, మడికంటి మధు, నీల ఆగయ్య, మొగిలి బిక్షపతి , బోయిని కృష్ణ, దుస్స పరుశరాములు, దాసరి సాయి, పిట్టల ఎల్లయ్య, కట్ట రాజేష్, పుట్టల విష్ణు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను సన్మానించిన రీజినల్ అధ్యక్షులు: బానోత్ కృష్ణ నాయక్



**భద్రాద్రి జిల్లా/ మణుగూరు/ డిసెంబరు.01/ అక్షరం న్యూస్:**

ఎన్.ఎం.డిసి (ఐఎన్.టి. యుసి) రాష్ట్ర నాయకులు బానోత్ బాలు నాయక్ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎన్.ఎం.డిసి గెస్ట్ హౌస్ కు చేరుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (327) ఐఎన్.టి.యుసి అనుబంధ సంఘం బిటి.పి.ఎస్ రీజినల్ అధ్యక్షులు బానోత్ కృష్ణా నాయక్ అనంతరం ఆయనతో కలిసి ఎన్.ఎం.డిసి (ఐఎన్.టి.యుసి) రాష్ట్ర నాయకులు బానోత్ బాలు నాయక్ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొని బానోత్ బాలు నాయక్ ను సన్మానించారు.

# శాస్త్రీయ దృక్పథంతో విద్యార్థులు విద్యను అభ్యసించాలి

### విద్యార్థులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన ఉన్నత శిఖరాలను చేరుకోవాలి... జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

శాస్త్రీయ దృక్పథంతో విద్యార్థులు విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న జిల్లాస్థాయి వైజ్ఞానిక ఇన్స్పైర్ ప్రదర్శన రెండవ రాజు ఆదివారం కలెక్టర్ అద్వైత్ సింగ్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. శాస్త్రీయ దృక్పథంతో విద్యార్థులు విద్యను అభ్యసించాలన్నారు ప్రదర్శనలు పొందిన జ్ఞానాన్ని జీవితంలో ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి సుమారు పదివేల మంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో కార్యక్రమాన్ని తిలకించారని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ విద్యార్థులకు మరింత నైపుణ్యాల్ని విజ్ఞాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడతాయని సుస్థిరమైన అభివృద్ధి శాస్త్ర విజ్ఞానం ద్వారా సాధించగలమని ఏ దేశభక్తి అయిన ఆదేశా విద్యార్థులపై ఆధారపడుతుందని విద్యార్థులు ప్రకృతి వైపరీత్యాలు పర్యావరణం పరిరక్షణ పై మరిన్ని ప్రాజెక్టులు చేయాలని ఉపాధ్యాయులు అందుకు అనుగుణంగా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు . ప్రత్యేక అతిథిగా విచ్చేసినటువంటి అడిషనల్ కలెక్టర్ లెనిన్ వర్క్ సెల్ టోప్ మాట్లాడుతూ బాల్యం నుండి విద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవాలని పేర్కొనడం జరిగింది. అదేవిధంగా ఈరోజు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మిల్లెట్స్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ అనే అంశం మీద సైన్స్ సెమినార్లు నిర్వహించారు. వ్యాసరచన ప్రజా పాలన భజోత్సవంలో భాగంగా విద్యార్థులకు రెన్యువల్ ఎనర్జీ రిసోర్స్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో ఇన్స్పైర్ విభాగము, %=వాదీపూ% లో ఉపాధ్యాయ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ప్రదర్శనలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు ఈసీజీ మందుల శ్రీరాములు, వివిధ మండలాల ఎంఈఓ లు, వివిధ పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్, సంకా బద్రి నారాయణ, బానోత్ శంకర్, అంగోత్ రాం దాస్, గురునాధరావు తదిత పాల్గొన్నారు.








## కాంగ్రెస్ మండల అధ్యక్షునిపై సొంత పార్టీ నేతల దాడి

### కొత్తకొండ ఆలయంలో ఇరువర్గాల తోపులాట

### దాడిని ఖండించిన కాంగ్రెస్ పార్టీలోని దళిత నాయకులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 01(అక్షరం న్యూస్):**
కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీలోని కొందరు నాపై కక్ష కట్టి అవమానపరుస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య ఆవేదన వ్యక్తం చేసారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో మీడియాతో మాట్లాడారు.ఆదివారం కుడా చైర్మన్ వెంకట్రాం రెడ్డి కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయానికి రాగా కాంగ్రెస్ నాయకులు వెళ్లారు. ఆలయంలోకి స్వాగతం పలికేందుకు వెళ్లగా కొందరు కావాలనే తనను పక్కకు తోసేసారని వాపోయారు. కుడా ఛైర్మన్ స్వామి దర్శనం అనంతరం అర్చకులు గుడి లోపల ఆలయ సిబ్బంది శాలువాతో సన్మానిస్తుంటే అక్కడకు వెళ్లిన తనపై నరేందర్ అనే వ్యక్తి దాడి చేసాడని ఆరోపించారు. గొంతుపై చెయ్యివేసి నెట్టివేసాడని, సొంత పార్టీ నేతలే నాపై దాడి చేయించారన్నారు. తనను దళితుడనే కారణంతో అడుగడుగునా అవమానిస్తున్నారని వాపోయాడు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సీనియర్ నాయకుడైన నాకు మండల అధ్యక్ష పదవి కట్టబెట్టారని తెలిపారు. పార్టీలో 45 ఏండ్లుగా పనిచేస్తున్నానని, తనపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లానన్నారు. కాగా ఐలయ్యపై దాడి చేసిన నరేందర్ పై పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా పార్టీలోని దళిత నాయకులు ఐలయ్య పై దాడిని ఖండించారు. దాడి చేసి అవమానించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ మండల అధ్యక్షునికి మద్దతుగా సీనియర్ నాయకులు పొన్నాల మురళి, యూత్ కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ అధ్యక్షులు గజ్జెల రమేష్, మాజీ ఎంపిటిసి బొల్లంపెల్లి రమేష్, మాడుగుల చింటూ, బొల్లంపెల్లి రాజు, అంబాల రాజ్ కుమార్, పూర్ణచందర్, పోగుల శ్రీకాంత్, చిట్కూరి అనిల్, కొమ్ముల రవీందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలి

### -పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలి...జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 1.**
విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని, పరిసరాలను పరిశుభ్రముగా ఉంచాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉపాధ్యాయులను ఆదేశించారు.పట్టణంలోని పత్తిపాక ఆశ్రమ ఉన్నత పాఠశాల బారులు, వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా వసతి గృహం లోని డైనింగ్ , హాల్ కిచెన్ షెడ్, స్టడీ రూమ్స్, టాయిలెట్స్ , పరిశీలించారు, నిరంతర విద్యుత్ సదుపాయం అదేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు,
భోజనం సిద్ధం చేసే నిత్యవసర వస్తువులను స్టోర్ రూమ్ లో జాగ్రత్తగా పరిశుభ్రంగా భద్రపరచాలని, భోజనం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పరిరక్షణ పాటించాలని, సూచించారు,
మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలన్నారు, వంటశాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సూచిస్తూ, నిరంతరం విద్యార్థులను, సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు, వసతి గృహంలోని సీసీ కెమెరాల పనితీరులు పరిశీలించారు, రాత్రివేళలో విష క్రిమి కీటకాలు విషసర్పాలు, రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ప్రజాపాలన ప్రజావిజయోత్సవాల్లో వైరా విద్యుత్ కార్యాలయాన్ని దీపాలంకరణలతో ముస్తాబు..



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)**
ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా.. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు తెలియజేస్తూ కార్యక్రమం వైరా విద్యుత్ కార్యాలయాన్ని రకరకాల విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. వైరా మండల విద్యుత్ శాఖ అధికారి పి. సుందర్ కుమార్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## రైతు పండుగ విజయవంతం పట్ల మంత్రి తుమ్మల కు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అభినందనలు.



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)**
తుమ్మల నివాసానికి వెళ్లి పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపిన మహేష్ కుమార్ గౌడ్.ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్ లో రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల స్వయంగా ఏర్పాట్లు పరిశీలిస్తూ స్టాల్స్ ఏర్పాటు తో పాటు రైతాంగం కు ఆదునిక సాగు పద్ధతులు యాంత్రీకరణ పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని,బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ పై రైతు భరోసా పై యావత్ తెలంగాణ కు స్పష్టత ఇచ్చారని ,రేవంత్ పాలనలో రైతు రాజ్యం గా మారిందని ఇలాంటి తరుణంలో వ్యవసాయ శఖ మంత్రి గా తుమ్మల లాంటి రైతు బిడ్డ ఆదర్శ రైతు ఉండటం ఎంతో సంతోషంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.తన నివాసానికి వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ కు మంత్రి తుమ్మల శాలువా కప్పి స్వాగతం పలికారు.ఇరువురు నేతలు మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.

# కుల మతాలను వాడుకొని ప్రజలను విభజిస్తున్నారు..

### కులమత కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొనటం నేరం..మాస్ లైన్ జనబోజనాలలో వక్తలు...

### జన భోజనాలో...అంచనాకు మించి పాల్గొన్న ప్రజలు..

### జన భోజనాలను అపురూపంగా ఆదరించిన ఖమ్మం ప్రజలు..



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)**
ప్రత్యామ్నాయ సంస్కృతి పెంపొందించేందుకు సిపిఐ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఖమ్మంలో మలీదు జగన్ మామిడి తోటలో జరిగిన కుల మతాతీత జన భోజనాలను జయప్రదంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా వక్తలు మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పి. రంగారావు విద్యావంతుల వేదిక నాయకులు అంబటి నాగయ్య మాజీ మావోయిస్టు జంపన్న స్పర్శ అధ్యయన వేదిక బాధ్యులు స్పర్శ భాస్కర్ మాట్లాడుతూ ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య కుల మతాలు వైరుధ్యాలను పెంచి రాజకీయ పబ్బం పొందేందుకు కులమతాలను నిలబెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనికి వ్యతిరేకంగా అశేష ప్రజానీకం ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ప్రజలు చైతన్యమైతే పాలకుల ఆటలు సాగవు కనుక ప్రజల మధ్య తప్పుడు చరిత్రను సాంస్కృతిని సమాజ సమాజం ఆమోదించని సనాతన ధర్మాలను పెంపొందిస్తున్నారని వారు అన్నారు. అన్నం మెతుకులపై కులాన్ని అంటించి రాజకీయ లబ్ధి పొందేందుకు కుల భోజనాలను పెంపొందిస్తున్నారని వారు రాజ్యాంగం పై ప్రమాణం చేసిన ప్రజాప్రతినిధులు కులమత కార్యక్రమాలు ఎలా పాల్గొంటారు అని వారు ప్రశ్నించారు. కులభోజనాలకు పోవడం ఘనంగా చాలామంది భావిస్తున్నారని ఆ బాబా జానికి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య వాదులపై ఉందని అన్నారు. మనువాదం పెచ్చరుతున్న ఈ సమాజంలో ప్రజలు ఐక్యతను ప్రదర్శించాలని వక్తలు పిలుపునిచ్చారు. ప్రత్యామ్నాయ సంస్కృతిని ప్రోత్సహించేందుకు ఖమ్మం ప్రజలు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని వారి సందర్భంగా గుర్తు చేశారు. ప్రత్యామ్నాయ సంస్కృతికి తెలంగాణ ప్రజలు ఖమ్మం గుమ్మం వైపు చూస్తున్నారని ఈ సాంస్కృతిని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రయత్నించాలని వారు కోరారు. జన భోజనాల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా కళాకారులు ఆడి పాడిన రంజంప చేశారు.వక్తలు జన భోజనాలను ఇంత ఘనంగా నిర్వహించిన మాస్ లైన్ నాయకులని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు ఆవుల వెంకటేశ్వర్లు సివై పుల్లయ్య అశోక్, సిహెచ్ శిరోమణి, ఝాన్సీ, కొల్లేటి నాగేశ్వరరావు, శోభ, కే శ్రీనివాస్, తేజ ,రాకేష్, మంగతాయ్, లక్ష్మణ్, హనుమంతరావు, ఆజాద్, వెంకటేష్, లక్ష్మణ్, బల్లెపల్లి వెంకటేశ్వర్లు, ధరణి, కృష్ణ, లెనిన్, కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ వ్యాధి" ....నయం కంటే నివారణ ఉత్తమం"...

### ఎయిడ్స్ ను పూర్తిగా నిర్మూలించడం మన చేతుల్లోనే ఉంది జిల్లా జడ్జి : జి. భానుమతి

### హెచ్.ఐ.వి కి వ్యతిరేకంగా పోరాటంలో కలిసి నిలబడదాం డీఎస్పీ : అబ్దుల్ రెహ్మాన్

### ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల ప్రవర్తనలో మార్పు తీసుకోని రావడానికి కృషి డిఎం.హెచ్.ఓ: డా.భాస్కర్ నాయక్

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.01/ అక్షరం న్యూస్**







లైంగిక అంశాలపై తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎయిడ్స్ వ్యాధికి కారణమైన హ్యూమన్ ఇమ్యునో డిఫిషియన్సీ వైరస్ (హెచ్.ఐ.వి) నుండి తప్పించుకోవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.భాస్కర్ నాయక్ తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక ముర్రేడు వాగు బ్రిడ్జి నుండి రైల్వే స్టేషన్ సెంటర్ వరకు ఏర్పాటు చేసిన ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన దినోత్సవ ర్యాలీని జిల్లా సేవాధికార సంస్థ అధికారి జడ్జి జి. భానుమతి, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహ్మాన్ తో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా జడ్జి మరియు డిఎస్పీ మాట్లాడుతూ ఎయిడ్స్ ను పూర్తిగా నిర్మూలించడం మన చేతుల్లోనే ఉందని, సురక్షితమైన లైంగిక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎయిడ్స్ బారిన పడకుండా ఉంటామన్నారు. హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వారిలో ధైర్యం నింపడానికి మద్దతు ఇచ్చేందుకు, ప్రజలలో అవగాహన, చైతన్యం కలిగించడానికి ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 1న ఎయిడ్స్ దినోత్సవగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఎయిడ్స్ కు ఇప్పటికి సరైన మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమని అన్నారు. యువత చెడు మార్గాలను ఎంచుకొని హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడుతున్నారని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి ఉన్నవారితో సహజీవనం, కలిసి ఉండటం, కలిసి భుజించడం వలన వ్యాధి రాదని, రక్త మార్పిడి, సూదులు, లైంగిక సంబంధాల వల్ల వ్యాధి సోకుతుందని తెలిపారు. అనుకోకుండా హెచ్.ఐ.వి వైరస్ బారిన పడినవారు అధైర్య పడకుండా డాక్టరు సలహా మేరకు తగిన మందులు వాడుతూ ఎప్పటిలాగే జీవించవచ్చని సూచించారు.ఈ సంవత్సరం" ప్రపంచ హక్కుల మార్గంలో వెళ్ళండి" అనే థిమ్ తో ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని వివరించారు.

వ్యాధిగ్రస్తుల ప్రవర్తనలో మార్పు తీసుకోని రావటానికి కృషి డిఎం.అండ్ హెచ్.ఓ : భాస్కర్ నాయక్ .. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల ప్రవర్తనలో మార్పు తీసుకోని రావటానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కృషి చేస్తోందని డిఎం అండ్ హెచ్.ఓ డా.భాస్కర్ నాయక్ పేర్కొన్నారు. జిల్లాలో 2,998 మంది వ్యక్తులు హెచ్ఐవి పాజిటివ్ లుగా ప్రధాన ఆసుపత్రి లో గల ఎ.ఆర్.టి. కేంద్రంలో నమోదు చేయించుకొని ప్రతి నెల క్రమం తప్పకుండ మందులు తీసుకుంటున్నారనీ. ఇందులో అర్హులైన 1,206 మంది ఎ.ఆర్.టి. ఆసరా పెన్షన్ పొందుతున్నారన్నారు .వీరి కోసం జాగృతి, గాడ్ దేరిసా,మహిళా మండలి ,సెక్యూర్ అనే స్వచ్ఛంద సంస్థలు భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లాలో పనిచేస్తూ, వారి ప్రవర్తనలో మార్పు తీసుకోని రావటానికి కృషి చేస్తున్నాయనీ, వైఆర్.జి.కేర్ లింకు వర్కర్స్ స్కీమ్ కింద గ్రామీణ ప్రాంతలలో హై రిస్క్ ప్రవర్తన కలిగిన వ్యక్తుల కోసం పని చేయటం జరుగుతుందనీ వ్యాధి గ్రస్తులు అపోహలకు తావులేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకోని సమాజంలో జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఓ డా. కళ్యాణ్, డిప్యూటీ డెమో ఫైజ్ మొహియుద్దీన్, ఎ ఆర్టి ఎమ్.ఓ తేజస్విని, డిఏం అండ్ హెచ్.ఓ అధికారులు మరియు సిబ్బంది, పలు ఎన్జీఓస్, ఐసీటిసి, పిపిటీసీటి, ఎఆర్టి సిబ్బంది, సిద్ధార్థ నర్సింగ్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దూం దాం గా ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమం....

**ఏడాది కాలం ప్రజా ప్రభుత్వ విజయాలపై కళా ప్రదర్శనలు...**
**ఆరు గ్యారంటీలతో అభివృద్ధికి బాటలు..**
**ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకే ప్రజా పాలన..**
**ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో ఆకట్టుకున్న అంతడుపుల నాగరాజు బృందం నాటక, గేయ, నృత్య కళా ప్రదర్శనలు..**
**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)**





ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల విజయోత్సవాలు తెలియజేస్తూ నిర్వహించిన నాటక, నృత్య కళాప్రదర్శనలు దుం దాం గా కొనసాగి ఆకట్టుకున్నాయి.ఆదివారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండల కేంద్రం నాయుడుపేట చౌరస్తాలోని టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆరు గ్యారంటీ లతో అభివృద్ధికి బాటలు, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకే ప్రజా పాలన వచ్చిందని, సింగరేణి బొగ్గు అగ్గి మాది, ప్రభుత్వం వచ్చిన వెంటనే కొలువుల జాతర వచ్చింది, రాజీవ్ ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, గృహావసరాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా, కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల పంటలకు మద్దతు ధర, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, వచ్చింది వచ్చింది పల్లెలకు పండుగ సందడి, మా తెలంగాణ కోటి రతనాల వీణ, జై తెలంగాణ అని ఏడాది కాలంలో ప్రజా ప్రభుత్వవిజయాలను తెలియజేస్తూ అంతడుపుల నాగరాజు సారథ్యంలో నాటక, గేయ రూపంలో ప్రదర్శించిన కళారూపాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అంతకుముందు సాంస్కృతిక సారథి కళాకారులచే తెలంగాణలో రైతే రాజు అయ్యే, రైతుల నేస్తం మన రేవంత్ అన్న అని పాడిన గేయం అందరిని ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి/ మైనారిటీ సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా యువజన, క్రీడా సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, ఎం.పి.డి. ఓ. కుమార్, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, ఎంఇఓ శ్రీనివాసరావు, ఏపీఎం శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా విజయోత్సవ సాంస్కృతిక ప్రత్యేక కార్యక్రమం.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**మధిర లోని రెడ్డి గార్డెన్స్ లో అంతడుపుల నాగరాజు సారథ్యంలో సాయంత్రం 6.00 గంటల నుండి...**

**ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి...**




**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)**

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలలో భాగంగా నేడు (డిసెంబర్ 2న) మధిరలోని రెడ్డి రెడ్డి గార్డెన్స్ లో సాయంత్రం 6.00 గంటల నుండి అంతడుపుల నాగరాజు బృందంచే సాంస్కృతిక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్టిపిసి లో ఘనంగా కార్తిక దీపోత్సవం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎన్ టి పి సి పెర్మనెంట్ టౌన్షిప్ అభయాంజనేయ స్వామి దేవాలయంలో కార్తీకమాస దీపోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగ నిర్వహించారు. కార్తీకమాసం చివరి శనివారం పురస్కరించుకొని దేవాలయంలో మహిళా భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి దీపాలంకరణతో వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆలయ వేద పండితులు రుద్రపట్ల శ్రీకాంత్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీకపస విశిష్టతను వివరించారు. వందలాది దీపాలతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు .

## వరకట్నం వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

## జ్యోతి నగర్ ఎన్టిపిసి

డిసెంబరు 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో ఉండే దీప్తి 28 సంవత్సరాలు అనే యువతి, 2021 సంవత్సరంలో ఆటోనగర్ ఎన్టిపిసికి చెందిన అహర్వార్ నరేందర్ అనే వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకున్నది. వారికి ఒక కొడుకు సంతానం, గత కొన్ని రోజులుగా దీప్తిని ఆమె భర్త నరేందర్ ఏ పని చేయకుండా ప్రతిరోజు తాగి వచ్చి 20 లక్షలు కట్నం తీసుకురమ్మని శారీరకంగా మానసికంగా వేధించడంతో వేధింపులు భరించలేక నిన్నటి మధ్య రాత్రి తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కి ఉరివేసుకొని చనిపోయినది. మృతురాలి తండ్రి దేవరకొండ దివాకర్ ఫిర్యాదు మేర కు ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేయాగా గోదావరిఖని ఏసిపి శ్రీ ఎం రమేష్ విచారణ చేపట్టారు.

## ఇసుక మాఫియా పై ఇంటలిజెన్స్ ఆరా..!

## అక్షరం ఎఫెక్ట్..

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 01(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో అక్రమంగా ఇసుక దంపులు ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి. వారం రోజుల పరిధిలో అక్షరం దినపత్రికలో ప్రచురితమవుతున్న కథనాలపై ఇంటలిజెంట్స్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు సమాచారం. మండలంలో ఇసుక డంపులు, ఇసుక రవాణా జరిగే ప్రాంతాలను పరిశీలించి వివరాలు సేకరించినట్లు తెలిసింది. అనుమతులు లేకుండా మండలంలో ఇసుక తరలిస్తున్నారనే విషయంపై లోతుగా విచారణ ప్రారంభించారు. ఇసుక మాఫియా తో పాటు మండలంలో జరిగే అక్రమ వ్యాపారాలు, దందాల పై ఇంటెలిజెన్స్ అధికారులు వివరాలు సేకరించడం పై అక్రమార్కుల గుండెల్లో గుబులు మొదలైంది.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ... - వందలాదిగా తరలివచ్చిన స్వాములు.

### భక్తి పరవశంలో మునిగిపోయిన భక్తజనం.



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక ,డిసెంబర్01(అక్షరంన్యూస్) :**

మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ శనివారం రాత్రి ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పడిపూజకు పినపాక మణుగూరు, కరకగూడెం తదితర ప్రాంతాల నుండి అయ్యప్ప, శివ, భవాని గోవింద స్వాములు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా గణపతి పూజ కలశం పూజలు అనంతరం సాంబ, సిద్ధల హుస్సేన్, గురుస్వాముల మధురాతి మధుర గానంతో భక్తులను, స్వాములను భక్తి పరవశంలో మునిగిపోయారు. శరణు శరణు శరణు అయ్యప్ప స్వామి అనే గానం తో బయ్యారం, పోతిరెడ్డిపల్లి ప్రాంగణం అంతా మారుమోగిపోయింది. అయ్యప్ప స్వామి అభిషేక కార్యక్రమం ఎంతో కన్నులు పండుగ సాగింది. మేము కోరిన కోరికలు తీరాలంటూ పదునెట్టంబడి వద్ద భక్తులు పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం అభిషేకం పూజలు చేసిన స్వాముల వారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రవి గురుస్వామి, భరత్ గురుస్వామి, అశోక్, వీరబాబు జగదీష్, సిద్దు, బాను, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల భూములతో ఎమ్మెల్సీకి ఏమి సంబంధం..?

## -జిల్లా కలెక్టర్ చొరవ చూపి మాకు న్యాయం చేయాలి.

## -కమిషనర్ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 1.**

మాదిగల భూములతో శాసనమండలి సభ్యులు తక్కెళ్ళపల్లి రవీందర్ రావుకు ఏమి సంబంధం అని మాదిగ భూ నిర్వాసిత బాధ్యులు దాసరి రాములు, దండు వెంకన్న ధర్మారపు ఎల్లయ్య ఆరెంపుల దాసరి గోపాల్ దాసరి వెంకన్నలు ప్రశ్నించారు. పురపాలక సంఘ పరిధిలోని హైమా గార్డెన్ సమీపంలో నూతనముగా నిర్మిస్తున్న పురపాలక సంఘ భవనం సమీపంలో గల సర్వేనెంబర్ 253 లో 6 ఎకరాల 29 గుంటల భూమిలో సుమారు రూ..5 లక్షల ఖర్చుతో ప్రహరి నిర్మించగా, అటు నిర్మాణాన్ని పురపాలక సంఘ కమిషనర్ నోముల రవీందర్ రెడ్డి కూల్చివేసినట్లు తెలిపారు. ఆదివారం వారు సంఘట స్థలంలో వారు మాట్లాడుతూ తమ తాతలు, తండ్రులు రజాకార నవాబుల వద్ద పాలేరుగా పనిచేస్తే ఇనాముగా ఇచ్చిన భూమిలో సుమారు 70 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటూ జీవనం సాగిస్తూ వచ్చేవరమని తెలిపారు. ఇటీవల ఇట్టి కన్నేసిన భారాస పార్టీ నాయకులు, భూమిపై కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము రికార్డు తేగానే డొక్కాడని కడుబిద దుస్థితిలో బ్రతుకుతున్నామని, మాదిగల భూములను ఆక్రమించుకుంటున్నారే భయంతో పైసా పైసా పోగుచేసుకుని, అప్పులు తెచ్చి ప్రహరి నిర్మాణాన్ని చేసామని తెలిపారు. అట్టి ప్రహరిని గత నెల 27 తారీఖున నూతనంగా నిర్మిస్తున్న పురపాలక సంఘ భవన నిర్మాణ పనులను పరిశీలనకు వచ్చిన శాసనమండలి సభ్యులు తక్కెళ్ళపల్లి రవీందర్ రావు తమ భూములపై కన్నివేసి, తనకున్న రాజకీయ పలుకుబడితో పురపాలక సంఘ కమిషనర్ నోముల రవీందర్ కు ఏమి చెప్పారో, ఏమో కానీ మరుసటి రోజే అనగా నవంబర్ 28న పురపాలక సంఘ పట్టణ ప్రణాళిక అధికారులు, సిబ్బంది కమిషనర్ నోముల రవీందర్ ఆదేశాలతో జెసిపి తో తాము అప్పులు చేసి నిర్మించుకున్న ప్రహరిని కూల్చి వేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పౌరపాలక సంఘ కమిషనర్ నోముల రవీందర్ తమకు ఎలాంటి నోటీసులు కానీ, సమాచారం కానీ తెలపకుండా అన్యాయంగా, అక్రమంగా ప్రహరీ నిర్మాణాన్ని కూల్చివశారని, ఈ దుశ్చర్యకు పాల్పడిన కమిషనర్ పై పురపాలక సంఘ ఉన్నతాధికారులు శాఖ పరిమిన చర్యలు తీసుకొని, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి తమకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ప్రహరీ నిర్మాణాన్ని కూల్చివేసిన దానిపై కమిషనర్ ను తాము వివరణ కోరగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు చెప్పుతేనే కూల్చి వేసినట్లు తెలిపారని వారు అన్నారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ కలెక్టర్ కు, పురపాలక సంఘ ఉన్నతాధికారులకు వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు, తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఈ దుశ్చర్యకు పాల్పడిన



పురుపాలక సంఘ కమిషనర్ నోముల రవీందర్ పై శాఖపరమైన చర్యలు తీసుకొని, తమకు నష్టపరిహారం చెల్లించి తమకు న్యాయం చేయాలని వారి కోరారు. ఇట్టి విషయంపై తమకు న్యాయం జరగకుంటే ప్రహరీ నిర్మాణాన్ని కూల్చివేసిన ప్రాంతంలోనే మాదిగ భూ నిర్వాస బాధిత వంద మంది కుటుంబాలు మూకుడుమడిగా దీక్ష చేపడతామని హెచ్చరించారు.

# నకిలీ కాపు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ వల్ల నష్టపోతున్న తెలంగాణ మున్నూరు కాపులు

**డబ్బులు తీసుకొని కాపు సంఘం సర్టిఫికెట్లు జారి**

**మున్నూరు కాపులకు నిస్వార్థం సేవలు అందించే వ్యక్తులనే ఎన్నుకోవాలి :కనకేష్ పటేల్**

**పాల్వంచలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం సమావేశం**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ డిసెంబర్.01/ అక్షరం న్యూస్**

మున్నూరు కాపులకు నిస్వార్థంగా సేవలు అందించే వ్యక్తులనే ఎన్నుకోవాలని మున్నూరు కాపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ పిలుపునిచ్చారు. తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాల్వంచలోని వర్తక సంఘం భవనం నందు పాల్వంచ పట్టణ, మండల మున్నూరు కాపుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి పాల్వంచ పట్టణం మరియు మండలం నుండి మున్నూరు కాపు కులస్తులు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ గతంలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం పేరిట రాష్ట్ర కమిటీ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, ఆయొక్క కమిటీకి అనుబంధంగా పాల్వంచ పట్టణ మరియు మండల కమిటీలు ఏర్పాటు చేయడం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ రాష్ట్ర కమిటీ ఏర్పాటైన కొద్ది రోజుల తర్వాత గతంలో అనగా మూడు సంవత్సరాల క్రితం పాల్వంచ పట్టణ, మండల కమిటీలు ఏర్పాటు చేయడానికి సమావేశం ఏర్పాటు చేస్తే ...అప్పుడు కొంతమంది వ్యక్తుల వల్ల ఆ కమిటీల ఏర్పాటు వాయిదా పడిందని, వాయిదా పడటం వల్ల కొంతమంది మున్నూరు కాపు వ్యక్తులు మరియు మున్నూరు కాపు కులమునకు సంబంధం లేని ఆంధ్రా ప్రాంతానికి చెందిన తూర్పుకాపులు, నాగేశపొల్లు కలిసి ఒక సంవత్సరం క్రితం పాల్వంచ పట్టణ మున్నూరు కాపు సంఘం అని రిజిస్ట్రేషన్ చేయించుకుని, పాల్వంచలో మున్నూరు కాపు సంఘం అంటే వారిదేనని, తూర్పుకాపులు, నాగేశ పొల్లు 500 రూపాయలు తీసుకొని కుల సంఘం సర్టిఫికెట్లు జారి చేస్తూ వారికి సంబంధం లేని మున్నూరు కాపు కులాన్ని వారి కులం అని చెప్పు కోవడం విడ్డూరంగా ఉన్నదని ఆరోపించారు. దీని వల్ల నిజమైన తెలంగాణ మున్నూరు కాపులకు భవిష్యత్తులో తీవ్ర అన్యాయం జరిగే పరిస్థితి ఉన్నదని అందువలన ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన తూర్పుకాపులు, నాగేశపోళ్ళు మున్నూరు కాపు సంఘం పేరిట కమిటీలు ఏర్పాటు చేసుకుని మున్నూరు కాపు కుల ధ్రువీకరణ పత్రాలు పొందడం వలన తెలంగాణ మున్నూరు కాపులు నష్టపోతున్నారని వాపోయారు. తప్పుడు సర్టిఫికెట్లను పొందడం కోసం దళారులను ఆశ్రయించి తహసిల్దార్ కార్యాలయంలో డబ్బులు ఇవ్వడం వలన నిజమైన మున్నూరు కాపులు కుల ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకుంటే వారిని నానా ఇబ్బందులకు గురిచేస్తూ తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఆరోపించారు. వారి ఆగడాలు వల్ల డబ్బులు ఇస్తేనే సర్టిఫికెట్ ఇస్తాము అనే పరిస్థితి వచ్చిందని, నిజమైన మున్నూరు కాపులు వాళ్ళ కులం సర్టిఫికెట్ తీసుకోవడానికి డబ్బులు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించారు. వీరి ఆగడాలను అతకట్టించేందుకు నిజమైన తెలంగాణ మున్నూరు కాపులతో కలిసి పాల్వంచ పట్టణ, మండల కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ కమిటీలలో తూర్పు కాపులకు, నాగేశపొల్లకు అవకాశం ఉండదని, అలాగే ఈ యొక్క కమిటీలలో అవకాశం కావాలనుకునే సభ్యులు నిస్వార్థంగా మున్నూరు కాపులకు సేవ చేయాలని, కుల సంఘం సర్టిఫికెట్లకు కానీ, మున్నూరు కాపులకు ఇతర సమస్యలు ఏమైనా వస్తే వాటిని పరిష్కరించే విషయంలో గాని ఎటువంటి డబ్బులు తీసుకోవద్దని, అలాగే మున్నూరు కాపులకు ఎటువంటి సమస్యలు వచ్చిన వాటిని పరిష్కరించే విధంగా కృషి చేసే వారే ఈకమిటీల్లో ఉండాలని, ఏర్పడబోయే కమిటీలకు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు.

ఆ తర్వాత హాజరైన పలువురు మున్నూరు కాపు నాయకులు సభను ఉద్దేశించి మున్నూరు కాపు కులస్తుల పలు సమస్యల పట్ల ప్రసంగించారు. ఈ సమావేశంలో నాయకులు చింత నాగరాజు, ఆకుల ఆనంద్, మిరియాల కమలాకర్, మద్దుల వీర మోహన్ రావు, బాలినేని సత్తిబాబు, బాలినేని నాగేశ్వరరావు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, తోట మల్లేశ్వరరావు, సాధం రామకృష్ణ, పత్తిపాటి శ్రీనివాసరావు, పూసల కొండలరావు, కొత్తచెరువు హర్షవర్ధన్, ముళ్లపాటి శ్రీకాంత్, గ్రంధి రమేష్, సంగీతం లెనిన్, తోట శ్రీనివాసరావు, ముత్యాల శేఖర్, అల్లాడ రమేష్, అడపాల వెంగళరావు, గంధం నరసింహారావు, కనకం రామయ్య, భోగి లక్ష్మయ్య, రామిశెట్టి లక్ష్మణ్, తోట ప్రవీణ్, ధర్మపురి ప్రసాద్, పూజాల ప్రసాద్, జమ్ముల శివ, బాలినేని వీరయ్య, చిల్ల వెంకన్న, అన్నం ప్రభాకర్, బండారి సుధాకర్, బండారి క్రాంతి, వాసనశెట్టి వెంకటేశ్వర్లు, బండి వెంకన్న, మద్దిరాల అశోక్, కుమ్మరికుంట్ల నాగేశ్వరరావు, తోట లోహిత్ సాయి,గోవాడ గుణ, ముత్తినేని గోకుల్, ధర్మపురి రాము, తోట గోపి చరణ్, యమ్మన భాను తేజ, వేమా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వాలు...

## సిపిఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 1.**

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని పాత కలెక్టర్ ఆఫీస్ ఏరియా కాలనీ శాఖ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూఆరు గ్యారెంటీలు అని హామీలు ఇచ్చి అధికారం లో వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అధికారం లో వచ్చి సంవత్సరం అయిన కూడ స్థానిక సమస్యలు,హామీలను విస్మరిస్తున్నయి.ఇస్తున్న ఒకటి రెండు హామీలను కూడ అరకొరగా ఇస్తు ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుస్తుంది. అలాగే కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు నల్ల ధనాన్ని వెనక్కి తిస్కొస్తా అని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ (కేంద్ర ప్రభుత్వం) కార్పొరేట్ శక్తులకు తొత్తుగా వ్యవహరిస్తుంది.అలాగే దేశం లో జరిగే ఎన్నికలలో %జుఎవీ% లు టాంపరింగ్ జరుగుతున్నాయి అనే ఆరోపణలు ఉన్నాయి వాటిని సమగ్ర విచారణ జరిపి ఎన్నికలలో బ్యాలెట్ ఎన్నికల వ్యవస్థ తేవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో2 టౌన్ కార్యదర్శి అల్లి శ్రీనివాస్ రెడ్డి ,పట్టణ కమిటీ సభ్యులు హేమ నాయక్, 2 టౌన్ ఏరియా కమిటీ సభ్యుడు తజ్జు శాఖ కార్యదర్శి రాజేష్,సురేష్,ఎగేష్.రవి,సత్యనారాయణ,స్రవంతి,బిందు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వాలు...సిపిఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 1.**





ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని పాత కలెక్టర్ ఆఫీస్ ఏరియా కాలనీ శాఖ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు అని హామీలు ఇచ్చి అధికారం లో వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అధికారం లో వచ్చి సంవత్సరం అయిన కూడ స్థానిక సమస్యలు,హామీలను విస్మరిస్తున్నయి.ఇస్తున్న ఒకటి రెండు హామీలను కూడ అరకొరగా ఇస్తు ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుస్తుంది. అలాగే కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు నల్ల ధనాన్ని వెనక్కి తిస్కొస్తా అని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ (కేంద్ర ప్రభుత్వం) కార్పొరేట్ శక్తులకు తొత్తుగా వ్యవహరిస్తుంది.అలాగే దేశం లో జరిగే ఎన్నికలలో %జుఎవీ% లు టాంపరింగ్ జరుగుతున్నాయి అనే ఆరోపణలు ఉన్నాయి వాటిని సమగ్ర విచారణ జరిపి ఎన్నికలలో బ్యాలెట్ ఎన్నికల వ్యవస్థ తేవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో2 టౌన్ కార్యదర్శి అల్లి శ్రీనివాస్ రెడ్డి ,పట్టణ కమిటీ సభ్యులు హేమ నాయక్, 2 టౌన్ ఏరియా కమిటీ సభ్యుడు తజ్జు శాఖ కార్యదర్శి రాజేష్,సురేష్,నాగేష్.రవి,సత్యనారాయణ,స్రవంతి,బిందు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఓవర్సీస్ పథకానికి దరఖాస్తు చేసుకోండి

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /డిసెంబర్.01/ అక్షరం న్యూస్:**



2024 విధ్యా సంవత్సరం పాల్ సీజన్ కు విదేశాల్లో ఉన్నత విద్యలను అభ్యసిస్తున్న మైనారిటీ విద్యార్థుల కొరకు మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న సీఎం ఓవర్సీస్ పథకానికి అర్హులైన విధ్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం ఐదు లక్షల రూపాయల లోపు కలిగి, అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, సౌత్ కొరియా, జపాన్, ఫ్రాన్స్, న్యూజిలాండ్ దేశాలలో పీజీ, పీహెచ్.డి లలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు మాత్రమే ఈ స్కాలర్ షిప్ పొందడానికి అర్హులని పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు డిసెంబర్ 31 వ తేదీ లోపు సంబంధిత ధృవీకరణ పత్రాలతో %ష్ష్.వశ్రీఖఅస్త్రుఖువజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీఇ.ఱఅ% అనే వెబ్ సైట్ నందు ఆన్లైన్ చేసిన హార్డ్ కాపీ మరియు సంబంధిత పత్రాలను జిల్లా కలెక్టరేట్ లలోని మైనారిటీ సంక్షేమ కార్యాలయాలలో సమర్పించాలని తెలిపారు. ఈ ఉపకార వేతనాలకు ఎంపికైన వారికి 20 లక్షల రూపాయలతో పాటు విమాన చార్జీల నిమిత్తం 60 వేల రూపాయలు కూడా అందిస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లింలు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకై 8520860785 నంబర్ కు సంప్రదించాలని అన్నారు.

## పూర్తిగా చదవాలి క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి...డాక్టర్ కబీర్ సిద్ధికి





**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)**

మెడికో ప్రపంచంలో నూతనంగా మొదటి సంవత్సరం ప్రవేశంతో వస్తున్న విద్యార్థిని విద్యార్థులు తమ పాఠ్యపుస్తకాల సబ్జెక్టు ఇతర వైద్య సంబంధిత ఆర్టికల్స్ ను పూర్తిగా చదవాలని వాటిని క్షుణంగా అర్థం చేసుకోవాలని డేర్ ( డాక్టర్ అసోసియేషన్ ఫర్ రిలీఫ్ అండ్ ఎడ్యుకేషనల్ ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కబీర్ సిద్ధికి అన్నారు. స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐఎంఏ ) హాలులో డాక్టర్ అసోసియేషన్ ఫర్ రిలీఫ్ అండ్ ఎడ్యుకేషనల్ మరియు ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికోస్ ఫర్ సర్వీస్ అండ్ అకాడమిక్స్ సంస్థల ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నా విద్యార్థినీ విద్యార్థులకు ఎలా చదవాలి ఏదీ చదవాలి వాటిని ఎలా గుర్తు పెట్టుకోవాలి కేవలం పాఠ్య పుస్తకాలేనా ఇందులో దేనిని ప్రాముఖ్యతను ఇవ్వాలి అనే తదితర అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. కబీర్ సిద్ధికి తొలుత మాట్లాడుతూ వైద్య విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాల తో పాటు ఇతర వైద్య సంబంధిత పుస్తకాలను పూర్తిగా చదవాలని వాటిని క్షుణంగా అర్థం చేసుకోవాలని తద్వారా తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. రోజుకి ఎన్నిసార్లు చదవాలి ఎన్ని పుస్తకాలు చదవాలి అనేది విషయానికి సంబంధించి ఎలాంటి నియమ నిబంధనలు లేవని మనం నిత్యం అప్డేట్ కావాలి అంటే నిత్యం విద్యార్థి లాగానే నేర్చుకుంటూ ఉండాలని సూచించారు. అనంతరం ఖమ్మం అధ్యక్షుడు డాక్టర్ అన్వర్ పాషా మాట్లాడుతూ వైద్య విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చే ముఖ్యమైన సలహా ఏమిటంటే చదువుతోపాటు కొన్ని విషయాలను నేర్చుకోవాలి మరియు మనుషుల సైకాలజీ ని కూడా అర్థం చేసుకోవాలని కోరారు. డేర్ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ . నైమా సుల్తానా మాట్లాడుతూ మన విశ్వాసాలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఐహిక , దైవిక అంశాల సమన్వయంతో వైద్య విద్యను అభ్యాసించాలని పిలుపునిచ్చారు. సదస్సు అనంతరం నూతన వైద్య విద్యార్థినులకు విద్యార్థులకు ఘనంగా సన్మానించి , సంస్థ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికోస్ ఫర్ సర్వీస్ అండ్ అకాడమిక్స్ హైదరాబాదు అధ్యక్షులు డాక్టర్ మేరజుద్దిన్ డేర్ హైదరాబాదు సెక్రటరి డాక్టర్ ఉసామా డేర్ ఖమ్మం ఉపాధ్యక్షులు డాక్టర్ ముష్తాఖ్ అహ్మద్ , డాక్టర్ ఆరిఫ్, సెక్రటరిస్ డాక్టర్ షెక్ ఫయాజ్, డాక్టర్ గులాం షరీఫ్ , ట్రెజరర్ డాక్టర్ మన్సూర్ ఇలాహి , డాక్టర్ ముక్తార్ అహ్మద్ , మహిళా విభాగం సెక్రటరి డాక్టర్ ఆమిరా, షమా ఫిర్దౌస్ ,డాక్టర్ అరషితా , నహిదా సదఫ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఇంత పెద్ద విగ్గు.. ఎప్పుడైనా చూశారా?



ఇందులో ఎక్కువభాగం మహిళలే ఉంటున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన డానీ రెనాల్డ్స్ కూడా ఇదే కోవకు చెందుతుంది. 2017లో అమెరికా తార డ్రూ బ్యారీమోర్ ఓ టీవీ కార్యక్రమంలో 7 అడుగుల 4 అంగుళాల వెడల్పు గల విగ్గు ధరించి రికార్డు సృష్టించింది. ఆమెను స్ఫూర్తిగా తీసుకున్న డానీ తను కూడా అంతకంటే పెద్ద విగ్గు తయారుచేసి ధరించాలనుకుంది. ఈక్రమంలో ఇటీవలే 8 అడుగుల 6 అంగుళాల విగ్గు ధరించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్లో స్థానం సంపాదించింది. ఆమె గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందామా...

**ఆ కార్యక్రమం చూసి...**

అమెరికా తార డ్రూ బ్యారీమోర్ 2017లో ఓ కార్యక్రమంలో 7 అడుగుల 4 అంగుళాల విగ్గు ధరించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్లో స్థానం సంపాదించింది. ఈ విగ్గును నిపుణులైన కెల్లీ హాన్సన్, రాండీ కార్ఫాగ్నోలు తయారుచేశారు. ఆస్ట్రేలియాకు చెందిన డానీ రెనాల్డ్స్ ఈ కార్యక్రమాన్ని చూసి ఎంతో స్ఫూర్తి పొందింది. తను కూడా పెద్ద విగ్గు తయారు చేసి ధరించాలనుకుంది. అయితే స్వతహాగా ఆర్టిస్ట్ అయినా డానీకి ఇలా విగ్గు తయారు చేయడంలో ఎలాంటి అనుభవం లేదు. కానీ, తను అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలనుకుంది.రెండు నెలలు శ్రమించి...డానీ తన లక్ష్యాన్ని చేరుకోవడానికి పక్కా ప్రణాళికను రూపొందించుకుంది. విగ్గు డిజైన్ కోసం డ్రూ ధరించిన విగ్గునే స్ఫూర్తిగా తీసుకుంది. అందులో చిన్న చిన్న మార్పులు చేస్తూ ఒక డిజైన్ను రూపొందించింది. ఇందుకు కావాల్సిన సింథటిక్ జుట్టు, పెద్ద రిబ్బన్లు, ఫ్యాబ్రిక్ను సిద్ధం చేసుకుంది. అయితే విగ్గు తయారు చేయడంలో ఇంతకు ముందు ఎలాంటి నైపుణ్యం లేకపోవడంతో విగ్ ఆర్టిస్ట్ మెగ్ విల్సన్ సహాయం తీసుకోవాలనుకుంది. అయితే విగ్గు తయారు చేసే క్రమంలో ఆమెకు ఒక సవాలు ఎదురైంది. రికార్డు సాధించాలంటే పెద్ద విగ్గు తయారు చేయడమే కాకుండా దానిని ఎలాంటి ఇబ్బంది లేకుండా ధరించాలి. అప్పుడే రికార్డు సాధ్యమవుతుంది. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని మెగ్తో కలిసి రెండు నెలలు నిర్విరామంగా శ్రమించి విగ్గు తయారు చేసింది. ఇందుకోసం దాదాపు నాలుగు వేల ఆస్ట్రేలియా డాలర్లు ఖర్చు పెట్టిందట. అంటే మన కరెన్సీలో సుమారు 2.20 లక్షలు అన్నమాట.

**ప్రదర్శన కూడా భారీగానే..!**

రెండు నెలల పాటు శ్రమించి తయారు చేసిన విగ్గుకు అంతే స్థాయిలో ప్రచారం కల్పించాలనుకుంది డానీ. ఇందుకోసం అడిలైడ్లోనే అతి పెద్ద గ్యాలరీ అయిన 'ఏస్ గ్యాలరీ'ని ఎంచుకుంది. ఇటీవలే జరిగిన ఓ ఎగ్జిబిషన్లో గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రతినిధుల ముందు దీనిని ప్రదర్శించింది. ప్రదర్శనకు ముందు డ్రూ రికార్డును ప్రస్తావిస్తూ మెగ్తో కలిసి తాను స్వయంగా పెద్ద విగ్గు తయారుచేశానని చెప్పుకొచ్చింది. ఆ తర్వాత అభిమానుల చప్పట్ల నడుమ ఆ విగ్గును ధరించింది. ఈ కార్యక్రమంలో సెలబ్రిటీ విగ్ మేకర్ మ్యాట్ జాన్సన్ కూడా ఉన్నారు. ఆ తర్వాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారు ఆమెకు ప్రశంసాపత్రాన్ని అందించారు. అయితే దీనికి సంబంధించిన వీడియోని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారు ఇటీవలే తమ ఇన్స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీనికి అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది.

## చిట్టిపొట్టి మిఠాయిలొచ్చాయ్!



నాలుగు గులాబ్జామున్లు ఒకేసారి నోట్లో వేసుకోగలరా... అరిసెను తుంచకుండా అమాంతం నమిలి మింగేయగలరా... భోజనంతో పాటు ఒకటికి నాలుగు బొబ్బట్లు తింటారా...ఇదివరకేమో కానీ ఇప్పుడైతే వాటన్నింటికీ 'యస్' చెప్పేయొచ్చు... ఎందుకంటే ఈ మిఠాయిలన్నీ చిట్టిసైజుల్లో వచ్చేశాయి మరి!'మిఠాయి'... ఈ పేరు వినగానే నోట్లో నీళ్లూరిపోతాయి. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరికీ ఇది తాయిలమే. అంతేనా... ఉద్యోగం వచ్చినా, పెళ్లి కుదిరినా, పాపాయి పుట్టినా, ఇల్లు కొన్నా... ఇలా జీవితంలో జరిగే ఆనందకరమైన సందర్భాలన్నింటినీ తీపితోనే పంచుకుంటాం. పండుగలన్నింటినీ స్వీట్లతోనే చేసుకుంటాం. శుభకార్యాలకు సూచిక లాంటిది కాబట్టే అన్ని వేడుకల్లోనూ రకరకాల మిఠాయిల్నీ చేర్చుతాం. కానీ ప్రస్తుతం- ఆరోగ్యపరంగా పాటిస్తున్న డైట్ల వల్లనో, లావు పెరగకూడదనో చాలా వరకూ మిఠాయిల్ని తినడం తగ్గించేస్తున్నారు. 'అమ్మో అంత తినలేం అంటూ' అరిసెలు, కజ్జికాయలు, బొబ్బట్ల లాంటి సంప్రదాయ స్వీట్ల జోలికే వెళ్లడం లేదు. ఇంటికొచ్చిన అతిథులు కూడా ఒకటి పూర్తిగా తినలేక, కాస్త తుంచేసి వదిలేయడం ఇష్టం లేక తినాలని అనిపించినా ముట్టుకోరు. మరి వీటన్నింటికీ పరిష్కారమే లేదా అంటే... కచ్చితంగా ఉందంటూ ఈ మినీ స్వీట్లకు రూపమిచ్చారు మిఠాయిల తయారీదారులు. ఇప్పటి వరకూ రుచుల్లోనే బోలెడన్ని వెరైటీల్ని తీసుకొస్తే... ఈమధ్య ఆకారాన్ని మార్చేసి చిట్టి మిఠాయిల్ని తయారుచేస్తున్నారు.ఎన్ని రకాలో...కొంతమంది గృహిణులు- పిల్లల కోసమనో, తినడానికి సులువుగా ఉంటుందనో చెక్కలూ బొబ్బట్లూ లాంటి పిండివంటల్ని మామూలు వాటికన్నా చిన్న సైజులో చేస్తుంటారు. సౌకర్యంగా ఉండే ఆ పద్ధతినే పాటిస్తూ ఇప్పుడు అన్ని రకాల మిఠాయిల్నీ మరింత చిన్నగా మినీ స్వీట్లలా మారుస్తున్నారు. నిమ్మకాయంత ఉండే గులాబ్జామ్ ద్రాక్ష పండు సైజులో, పూరీ అంత ఉండే బొబ్బట్లు, అరిసెలు... రూపాయి నాణెమంత పరిమాణంలో ఉంటాయి. ఇంకా పూతరేకులు, కజ్జికాయలు, కాజాల్లాంటివెన్నో అంగుళం సైజులో వస్తున్నాయి. అంతేనా, చిట్టి పరిమాణాల్లో బటన్ బాదుషా, బటన్ జాంగ్రీలూ వచ్చాయి. ఈ స్వీట్లే కాదు, చెక్కల్లాంటి కొన్ని పిండివంటలూ రూపాయి బిళ్ళల్లా పది ఇరవై కలిపితే గుప్పెడు నిండేలా దొరుకుతున్నాయి. స్వీట్ షాపుల్లోఇలా రెడీమేడ్గా అందుబాటులో ఉన్న చిట్టి మిఠాయిలతోపాటు మనకు కావాల్సిన పిండివంటల్నీ నచ్చినట్టు మినీ సైజుల్లో ప్రత్యేకంగా ఆర్డర్ ఇచ్చి తయారు చేయించుకోవచ్చు. వీటిని తయారుచేయడం కాస్త శ్రమే కావొచ్చు కానీ మొత్తం ఒక్కసారే నోట్లో పెట్టుకునేలా ఉండే వీటి సైజు వల్ల లాభాలు మాత్రం చాలానే ఉన్నాయి. స్వీట్లు తినాలనిపించినప్పుడు పూర్తిగా నోరు కట్టేసుకోకుండా వీటిని ట్రై చేయొచ్చు. పైగా ఈ చిట్టి మిఠాయితో వృథా అవుతుందన్న ఇబ్బందితో ఎక్కువ తినాల్సిన అవసరమే రాదు. ముఖ్యంగా పిల్లలు కూడా కాస్త తింటూ కాస్త వదిలేస్తూ మిఠాయిని చెత్తబుట్టలో పారేయరు. సౌకర్యంతోపాటూ చూడ్డానికీ ముచ్చటగా కనిపించే ఈ మినియేచర్ మిఠాయిలు వేడుకల్లోనూ సరికొత్తగా కనిపిస్తాయి. 'నో చెప్పకుండా చటుక్కున తినేలా ఉన్న ఈ చిట్టి మిఠాయిల ఐడియా అదిరిపోయిందే' అంటూ అతిథుల నుంచి ప్రశంసలూ అందిస్తాయి.

## అసలే.. పరీక్షల సమయం!

పిల్లలకు పరీక్షలు. చదివినవన్నీ జ్ఞాపకం ఉండాలిలి.. చదవడానికి ఓపిక ఉండాలంటే పోషక విలువలున్న ఆహారాన్ని అందించాలంటున్నారు నిపుణులు. పరీక్షలప్పుడు పిల్లల్లో సాధారణంగానే ఆందోళన, ఒత్తిడి మొదలవుతుంది. ఇవి కూడా శరీరంలోని శక్తిని హరిస్తాయి. నిస్సత్తువగా మారుస్తాయి. ఆరోగ్యంతోపాటు జీవక్రియలు సమన్వయం చేయగల శక్తి పిల్లలకు ఉండాలంటే పోషక విలువలున్న బ్యాలెన్స్డ్ డైట్ ద్వారానే వీలవుతుంది. శరీరం డీహైడ్రేట్ కాకుండా మంచినీళ్లను తాగించాలి. శారీరకంతోపాటు శ్వాస సంబంధిత వ్యాయామాలను చేయిస్తే తగినంత ఆక్సిజన్ అంది, శరీరం శక్తిమంతమవుతుంది. సమన్వయంగా.. కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లుసహా పాల ఉత్పత్తులు, తాజా కూరగాయలు, పండ్లు వంటివి రోజువారీ ఆహారంలో ఉండాలి. కార్బొహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని తీసుకుంటే నిద్ర వస్తుందని కొందరు భావిస్తారు. కానీ వీటిలో పీచు, చక్కెర స్థాయులు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచడమే కాకుండా శరీరాన్ని శక్తిమంతంగా మారుస్తాయి. అన్నం, గోధుమ, బీన్స్, అరటిపండ్లు



వంటివి జీర్ణమవడానికి కొంత సమయం పడుతుంది. దీంతో కాస్తంత మందంగా అనిపించే అవకాశం మాత్రమే ఉంటుంది. అయితే వీటిని పిల్లలకు అందించడం తప్పనిసరి. అలాగే పండ్లు, పాల ఉత్పత్తుల్లోని కార్బొహైడ్రేట్లు, కాల్షియం వంటివి పిల్లలను ఒత్తిడికి దూరంగా ఉంచుతాయి. పండ్లతో చేసే స్మూతీలు రుచికరంగానూ ఉంటాయి. చదువుపై ఏకాగ్రతను పెంచుతాయి.అసమానతగా..మూడుపూట్ల కడుపునిండా తినిపించాలి అనుకోవద్దు. కాస్త వెలితిగానే పెట్టండి.

## ఆకాష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న యువ నాయకుడు సోహెల్



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 01 / అక్షరం న్యూస్

ఆకాష్ జన్మదిన వేడుకలు పాల్గొన్న బిఆర్ఎస్ యువ నాయకుడు షేక్ సోహెల్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతీ ఒక్కరూ మతాలకు,కులాలకు, ప్రాంతాలకు అతీతంగా జరుపుకునే వేడుక పుట్టినరోజు.మన జీవితంలో ఆరోజు లేకపోతే ప్రపంచంలో మనం భాగం కూడా అయ్యుండేవారము కాదు. ఈ భూమిపైక వచ్చింది కూడా పుట్టిన రోజునే. చిన్న వయసులో పుట్టిన రోజంటే అదో పెద్ద పండగ. అనుకునేవారు. ఆకాష్ పుట్టినరోజు వేడుకలు.అయినప్పటికీ స్నేహితులు,, శ్రేయోభిలాషుల శుభాకాంక్షలు తెలిపారు ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటు.తుమ్మనపల్లి గ్రామంలో కేక్ కట్ చేసి శాలువా పూలమాలలతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ చైర్మన్ జైపాల్ నోవాన్ రాజు చంటప్ప తదిపరులు పాల్గొన్నారు. ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని ఆశిస్తున్నామన్నారు.

## బోధనేతర అంశాల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి

**తపస్ రాష్ట్ర కార్యదర్శి సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దుభాషి భాస్కర్**




సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 01 / అక్షరం న్యూస్

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం జిల్లా కార్యాలయం మాధవ సదన్ లో ఈ ఆదివారం జిల్లా అధ్యక్షులు దత్తాత్రి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన జిల్లా ఇంచార్జ్ దుబాషి భాస్కర్ హాజరై మాట్లాడుతూ.రాష్ట్రం లో ఉపాధ్యాయులను బోధనేతర పనులకు వినియోగిస్తూ బాధ్యులను చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడం తగదని అన్నారు. సమావేశానికి హాజరైన %=ూా% విభాగ్ సహ కార్యవహ నర్సిములు గారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో ఉపాధ్యాయ వృత్తి గొప్పదని తపస్ కార్యకర్త అందరికి ఆదర్శ0గా ఉండాలని అన్నారు.రాష్ట్ర సహ కోశాధికారి భాస్కర్ దేశ్ మాట్లాడుతూ డిసెంబర్ నెల 17 న హైదరాబాద్ లో జరిగే ధర్మాగ్రహ దీక్ష లో జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు.సమావేశం లో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దత్తాత్రి,ఆడివప్ప రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బస్వరాజ్,నర్సింహా రెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాల్ జిల్లా కోశాధికారి రమేష్,జిల్లా సంఘటన కార్యదర్శి మల్లికార్జున్,జిల్లా ఉపాధ్యక్షులు వినయ్,విజయకుమార్, చంద్రశేఖర్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.


## రేవణ సిద్దేశ్వర స్వామి దేవాలయం లో కార్తీక మాసం పూజలు...



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 01 / అక్షరం న్యూస్

ఝరాసంగం మండల ఈదులపల్లి గ్రామంలో ఆదివారం నాడు కార్తీక మాసం అమావాస్య మరియు ముగింపు సందర్భంగా శ్రీ చండికాంబ సహిత శ్రీ జగద్గురు రేవణ సిద్దేశ్వర స్వామి దేవాలయం నందు రుద్రాభిషేకం మరియు శ్రీ కేదారేశ్వర స్వామి వ్రతం అదే విదంగా అమ్మవారికి కుంకుమార్చన పూజ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సమస్త భక్తులు పాల్గొనడం జరిగింది.

## జహీరాబాద్ తులసి వనంలో కార్తిక దీపారాధన



సంగారెడ్డి / జహీరాబాద్ / కోహీర్ / డిసెంబర్ 01 / అక్షరం న్యూస్

జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ మండల్ బేడంపేట భద్రకాళి సమేత రాజయ్య స్వామి ఆలయంలో శనివారం రాత్రి కార్తీక మాసం దీపా ధారణ ఉత్సవ కార్యక్రమాలు జరిగాయి ఇందులో భాగంగా ఆలయ ఈవో శివ రుద్రయ్య ఆధ్వర్యంలో స్థానిక తులసి తోటలో తులసి కళ్యాణ మహోత్సవం సంప్రదాయ పద్ధతి ప్రకారం నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది అర్చకులు గ్రామస్తులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు..







సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 01 / అక్షరం న్యూస్

సంగారెడ్డి జిల్లా ఝారసంఘం మండల కేంద్రంలో గల శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయం లో గత 4 నెలల క్రితం బహిరంగ వేలంపాట ద్వారా ఝరసంగాం గ్రామానికి చెందిన కొమరి గోపాల్ కి దక్కడం జరిగింది.అనంతరం కొన్ని నెలలు తిరగకుండానే ఆలయ ఈవో అట్టి వేలంపాట ను రద్దు చేయడం జరిగింది. వేలంపాట సమయంలో కట్టిన దరావతు సొమ్ము ను మొత్తం వెనక్కి ఇవ్వకుండా నేడు కేతకీ ఆలయం ప్రాంగణంలో పార్కింగ్ పేరుతో పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో అక్రమ వసూళ్లకు పాల్పడడం జరుగుతుందని ఆరోపణలు వస్తున్నాయి. ఇట్టి విషయం పై ఆలయ ఈవో ని వివరణ కోరగా దురుసుగా మాట్లాడుతూ సమాధానం ఇవ్వడం జరిగింది.

## అప్పుడే" మొదలైన నీటి ఘోష



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 01 / అక్షరం న్యూస్

ఝరాసంగం గ్రామాలలో పాలకమండలి లేక, ప్రత్యేక అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామాల ప్రజలతోపాటు తండావాసులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బోజ్యా నాయక్ గ్రామపంచాయతీ పరిధిలోని టోప్యా నాయక్ తండాలో గత నెలరోజులుగా తాగునీటి ఎద్దడి ఏర్పడడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ ట్యాంక్ ఉన్నప్పటికీ ప్రస్తుతం నిరుపయోగంగా ఉంది. తండాలో ఉన్న బోరుకు సింగిల్ ఫేస్ మోటార్ బిగించి నీటి సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం సింగల్ ఫేస్ బోరు పనిచేయకపోవడంతో నీటి సమస్య తీవ్రమైంది. గత నెల రోజుల క్రితం కొత్తగా బోరు వేసినప్పటికీ విద్యుత్ సరఫరా లేకపోవడంతో తండావాసులు నీటి సమస్యతో సతమత మవుతున్నారు. విద్యుత్ సమస్యతో పాటు నీటి సమస్య తీర్చాలని తండా ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## చెరుకు తోట దగ్ధం..కాలి బూడిదైన ఎకరం చెరుకు



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 01 / అక్షరం న్యూస్

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 122 లో గల కోట హేమలత అనే రైతుకు చెందిన ఎకరా చెరుకు తోట ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని కాలి బూడిదైంది. చెరుకు తోట తో పాటు డ్రిప్పు పరికరాలు సైతం కాలిపోయాయి. సుమారుగా రూ. 2 లక్షల పంట నష్టం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఆరుగాలం కష్టపడి చేతికొచ్చిన పంట నష్టపోవడంతో రైతు హేమలత కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న జహీరాబాద్ అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసిన ఫలితం దక్కలేదు. నష్టపోయిన రైతుకు ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి వేడుకలు



కామారెడ్డిఎల్లారెడ్డి/కామారెడ్డి-ఎల్లారెడ్డి/డిసెంబర్1/అక్షరంన్యూస్:పోలీసు కిష్ట య్య ముదిరాజ్ 15వ వర్ధంతి సందర్భంగా లింగంపేట మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ ఆలయం వద్ద ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగ నివాళ్ళు అర్పించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ భ ట్టు విఠల్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలం గాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరు డు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ విగ్రహాన్ని ప్రతీ జిల్లా కేంద్రంలో ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కిష్టయ్య స్మ రకార్థం ట్యాంక్ బ్యాండ్ పై ఆయన విగ్రహా న్ని ఆవిష్కరించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులుకలిసి కట్టుగా అమరులై వీరుల ఆశయాల సాధన కోసం ప్రతీ జిల్లా కేంద్రంలో ముందుండి నడిపించాలని విజ్ఞ ప్తి చేశారు తెలంగాణ సాధన కోసమే ప్రా ణాలర్పించిన ప్రజా వీరులను భవిష్యత్ త రాలకుఅందించటానికి నిరంతరం కృషి చే యాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలం గాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్య క్షులు దాసరి సాయికుమార్ లింగంపేట్ చె దురు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దుర్ శెట్టి అశోక్ మండల ముదిరాజ్ సంఘం నా యకులు క్రాంతి కుమార్ అనిల్ కుమార్ ప ర్వయ్య సంగమేశ్వర్ శ్రీనివాస్ సాయికు మార్ కిషన్ బాలయ్య వెంకటిసంగయ్య స త్యం సాయిలు తదితర నాయకులు కా ర్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## స్టేట్ లెవల్ అండర్ -14 హాకీ టోర్నమెంట్ కి సైనిక్ స్కూల్ విద్యార్థి ఎంపిక




ఎనిమిదివ తరగతి విద్యార్థి పీ. దుర్గారాజు ఎంపిక

చొప్పదండి /కరీంనగర్, డిసెంబర్ 01( అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో జరిగిన స్టేట్ లెవెల్ అండర్ -14 హాకీ టోర్నమెంట్ లో 8 వ తరగతి విద్యార్థి మాస్టర్ పీ.దుర్గారాజు మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఇతను చొప్పదండి మండలము రుక్మాపూర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్ కు చెందిన విద్యార్థి . ఈ విద్యార్థినిని పాఠశాల డైరెక్టర్ కర్నల్, కేసీ.రావు, ప్రిన్సిపల్ జి కాళహస్తి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసు , ప్రమోద్ రాజు జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ , ఇనాక్ బాలసుందర్రావు, పీఈటీ విక్రమ్,సిబ్బంది అభినందించారు.

## ఘనంగా పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలు



చొప్పదండి/ కరీంనగర్, డిసెంబర్ 01( అక్షరం న్యూస్ )

చొప్పదండి మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం భవనం వద్ద ఆదివారం చొప్పదండి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మలి దశ తొలి అమరుడైన పుట్ట కొక్కుల అలియాస్ (పోలీస్) కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టయ్య త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆయన చిత్రపటానికి పూలమాలలు, వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల వెంకటేష్, ఉపాధ్యక్షులు నూనె శేఖర్, ప్రధాన కార్యదర్శి పిట్టల సంపత్, కుల పెద్దలు గణవేని లచ్చయ్య, సుంచు శ్రీను,ఉత్తర్ల శ్రీను, కీర్తి కనకయ్య, పిట్టల ఎల్లయ్య, సుంచు కొమురయ్య,పిట్టల తిరుపతి, పిట్టల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కౌలాస్ ప్రాజెక్టు పంటలను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్రజితవెంకట్రాంరెడ్డి

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 1/అక్షరం న్యూస్:జుక్కల్ నియోజకవర్గం లో ని కౌలాస్ నాలా ప్రాజెక్టుని ఆదివారం ఎల్లా రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రజిత వెంక టరామిరెడ్డి జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్య నారాయణ సందర్శించారు ఈసందర్భంగా కౌలాస్ నాలా ప్రాజెక్టుకు దిగువన ఉన్న వి ట్టల్వాడి సావర్గావ్ పలు గ్రామాలలోని ఆ రుతడి పంటలు కందులు జొన్నలు గోధు మ పంటలను పరిశీలించారుఆయనతో పాటు దిశ డైరెక్టర్ దేశముఖ్ రాజుమాజీ జెడ్పిటిసి సామెల్ సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపిటిసి శకావతలి పట్టణ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ గఫర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ బిక్కనూర్ సంజీవరెడ్డిఅడవి లింగాల శ్రీనివాసరెడ్డి త దితరులు పాల్గొన్నారు



## వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాల కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 1/అక్షరం న్యూస్ : మండలం ద్వారకా నగర్ కాలనీ వాస్తవ్యుల అధ్యక్షుడు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాల కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు ద్వారకా నగర్ కాలనీ వాస్తవ్యులైన భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు దంపతులు పాల్గొనడం జరిగింది వారిని ద్వారకా నగర్ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి మెమెంటో ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా వివిధ ఆట పోటీలు నిర్వహించారు ఈ యొక్క పోటీలలో గెలిచిన ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ఎమ్మెల్యే చేతుల మీద ఇవ్వడం జరిగింది అలాగే ఈ యొక్క కార్యక్రమానికి ద్వారకా నగర్ కాలనీ వాస్తవ్యులు పిల్లలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు మాట్లాడుతూ కార్తీక మాస వనభోజనాలలో కార్యక్రమంలో భాగంగా కుల మత అతీతంగా జరుగుతున్న ఈ కాలనీ వనభోజన కార్యక్రమాన్ని ద్వారకా నగర్ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు అలాగే భద్రాచలం నియోజకవర్గంలో ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తన దృష్టికి వచ్చిన ఏ సమస్యనైనా సాధ్యమైన తొందరగా పరీక్షరిస్తానని అలాగే కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్న తనకు తెలియజేయగలరని తెలిపారు నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు అదేవిధంగా భద్రాచలం టిడిపి అధ్యక్షులు ఎస్.కె అజీమ్ కూడా ఈ వనభోజనాల్లో పాల్గొనడం జరిగింది తను కూడా ఈ కాలనీ సభ్యుడు అయినందుకు సంతోషం వ్యక్తం చేశారు ద్వారకా నగర్ కమిటీ సభ్యులలో బి వెంకట్ రెడ్డి, బి కృష్ణ శ్రీనివాస్ నవీన్ ప్రసాద్ రెడ్డి హరీష్ నాగబాబు నవీన్ మరియు శ్రీమతి కమలా

## ప్రజల శ్రేయసే ప్రధాన లక్ష్యయ్యం, ప్రతీ క్షణం ప్రజల కోసం : పరకాల ఎమ్మెల్యే, రేవూరి ప్రకాష్ రెడ్డి...

**మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ**



హన్మకొండ జిల్లా /ఆత్మకూరు మండలం /గూడెప్పాడ్ గ్రామం /అక్షరం న్యూస్

పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా నాణ్యమైన పౌష్టికమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నాడు. ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ లోని పెద్దాపురం మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహం ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశాడు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ఏదైనా సమస్య ఉంటే చెప్పాలని పిల్లలతో కాసేపు ముచ్చటించాడు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి,విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని,ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నాడు.అనంతరం డైనింగ్ హాల్ ను పరిశీలించి, విద్యార్థులకు పౌష్టికమైన ఆహారాన్ని అందజేయాలని అన్నాడు . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పత్రికా ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సమావేశంలో మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంక్షేమ గురుకుల పాఠశాలలకు పెద్ద పీట వేస్తుందని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నాడు.గురుకుల పాఠశాలకు అవసరమాకు మౌలిక సదుపాల ఏర్పాటుకు తాను ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి అవసరమైన నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తానని అన్నాడు.గత ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోలేదని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కావాలనే గురుకుల పాఠశాలపై విమర్శలు చేస్తున్నారని తెలిపాడు.పెద్దపూర్ గ్రామంలో పాఠశాల భవన నిర్మాణ ఏర్పాటుకు స్థల పరిశీలన చేయడం జరిగిందని, త్వరలో పనులను ప్రారంభిస్తామని తెలిపాడు. అలాగే పాఠశాలకు సోలార్ వాటర్ హీటర్ ప్లాంట్ ను మంజూరు చేసామన్నాడు.తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభిస్తుంది అని దీనికి సంబంధించిన డిపిఆర్ కూడా తయారు చేయడం జరిగింది అన్నాడు.అన్ని వర్గాల పిల్లలు ఒకే దగ్గర ..ఒక కుటుంబంలగా చదువుకునేల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉండబోతున్నాయి అని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నాడు. గురుకుల పాఠశాలాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని,పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తెలియజేయాలి అన్నాడు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, అధికారులు, నాయకుడు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**రమ,ప్రధానోపాధ్యాయురాలు,జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల,**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 1/ అక్షరం న్యూస్ : జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలం నందు ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు రమ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అగ్రగామిగా ఉండాలి అంటే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోని అభివృద్ధి చెందాలని సూచించారు. వ్యవసాయం, తరగని ఇంధన వనరులు మొదలైన వాటిని వినియోగించుకుని భారతదేశంలోనే మన రాష్ట్రాన్ని ప్రప్రథమంగా ఉంచేందుకు విద్యార్థి దశ నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, పట్టుదలకలిగి ఉండి విద్యార్థులు విద్యలో 100 శాతం ఉత్తీర్ణతకి కృషి చేయాలని విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందాలని వివరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని "పునరుత్పాదక ఇంధన వనరులు" అనే అంశంపై వ్యాసరచన నిర్వహించారు. పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉదయాన్నే పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

**కొన్ని రోజుల నుండి ఉదయాన్నే పారిశుద్ధ్య పనులను**

**పరిశీలిస్తున్న మున్సిపల్ కమీషనర్ కె.నాగరాజు**



చొప్పదండి/ కరీంనగర్, డిసెంబర్ 01( అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లో ఉదయాన్నే పారిశుద్ధ్య పనులను చొప్పదండి మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు పరిశీలించారు. గత కొన్ని రోజుల నుంచి ప్రతి రోజూ ఉదయాన్నే కమీషనర్ పారిశుద్ధ్య కార్మికులు, ఇతర మున్సిపల్ సిబ్బంది వార్డులలో ఏవిధంగా పని చేస్తున్నారు అనేది కమీషనర్ తనే దగ్గరుండి పారిశుద్ధ్య పనులను ఇతర పనులను పర్యవేక్షిస్తున్నారు. చొప్పదండి పట్టణం పరిశుభ్రత గా ఉండాలనే ఉద్దేశం తో కమీషనర్ ఈవిధంగా పనులను పరిశీస్తున్నారు.కమీషనర్ తనే దగ్గరుండి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తుండటం వలన పట్టణ ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా జరిగిన గురజాడ సాహిత్య సంస్మరణ సభ...



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 1 /అక్షరం న్యూస్ :

తెలంగాణ సాహితి భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో స్థానిక శాఖా గ్రంథాలయం లో మహాకవి గురజాడ వర్ధంతి సందర్భంగా తాతోలు దుర్గా చారి అధ్యక్షతన సాహిత్య సంస్మరణ సభ ఘనంగా జరిగింది.అధ్యక్షులు మాట్లాడుతూ అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ అని, వాడుక భాషలో ఎన్నో రచనలు చేసి సమాజాన్ని చైతన్యవంతం చేసిన సంఘ సంస్కర్త అని వారే మన అడుగు జాడ అన్నారు.ముఖ్య అతిథి పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ గురజాడ సాహిత్యాన్ని స్మరించుకోవడం మన అదృష్టం అన్నారు.జిల్లా అధ్యక్షులు మండవ సుబ్బారావు మాట్లాడుతూ యువత గురజాడ ఆశయాలను నెరవేర్చాలన్నారు. ప్రముఖ కథకులు సిరంశెట్టి కాంతారావు మాట్లాడుతూ గురజాడ జరుగుతున్న సామాజిక అనాగరికతలపై కలం ఝుళిపించారు

కన్యాశుల్కం అనే నాటకం గొప్ప ప్రదర్శనలు ఇచ్చిందని,యువతకు మార్గదర్శి అని అన్నారు.కవి రాళ్ళబండి బాలాజీ రాజు, గ్రంథాలయ నిర్వాహకులు జానీ,ఏటుకూరి తిరుమలరావు,వాణీ మేడం,సోంపాక సీత,కుంజా నాగలక్ష్మి, ఎస్ కే.జహీదా బేగం.యం.పద్మావతి,తిరుపతి వెంకటాచలం,కే.దుర్గా ప్రసాద్, జే ఆర్ మూర్తి, పాఠకులు పాల్గొన్నారు.

## దేశాయిపేట ఏమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం నియామాకము



చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 01 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామంలో ఏమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గజ్జల లక్ష్మణ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ వేసినారు.గ్రామ అధ్యక్షులు కంపెల్లి చంద్రయ్య మాదిగ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అధ్యక్షులుగా నియమించినందుకు జిల్లా అధ్యక్షులు గజ్జల లక్ష్మణ్ కు ధన్యవాదాలు తెలిపారు.సంఘం కోసం ప్రజల కోసం పని చేస్తానని తెలిపారు ఉపాధ్యక్షులు అసంపెల్లి అంజయ్య మాదిగ,సంటి బాబు మాదిగ, కసపాక గంగస్వామి,మాదిగకట్కూరి అనిల్ మాదిగ,గజ్జెల గంగయ్య మాదిగ, పులిపాక అజయ్ మాదిగ,కసాపక రవి మాదిగ,కాశపాక అనిల్ మాదిగ, పూలిపాక బాబు మాదిగ,చంటి గంగయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మీసేవ ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా నూతన కమిటీ ఎంపిక

**ఆదివారం రోజున జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీ ఎంపిక**

**హాజరు అయిన రాష్ట్ర అధ్యక్షులు బైర శంకర్, ప్రధాన కార్యదర్శి మోహిద్**



మంచిర్యాల /డిసెంబర్ 01( అక్షరం న్యూస్ )

మంచిర్యాలలోని సున్నంబట్టివాడ లైన్స్ క్లబ్‌లో తెలంగాణ మీసేవ ఫెడరేషన్ జిల్లా సర్వసభ్య సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు

ఈ సమావేశంలో తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బైరా శంకర్, ప్రధాన కార్యదర్శి మోహీద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో జిల్లాలో కొత్త కమిటీని ఎన్నిక చేశారు. మంచిర్యాల జిల్లా నూతన కమిటీ కి కొత్తపల్లి సత్యనారాయణ జిల్లా అధ్యక్షుడిగా, అంకం వాసు ప్రధాన కార్యదర్శిగా, దేవరకొండ చంద్రశేఖర్ ఉపాధ్యక్షుడిగా, కొంపల్లి సతీష్ మీడియా కన్వీనర్‌గా నియమితులయ్యారు. మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గాల కమిటీ అధ్యక్షులుగా మద్దే చేరాలు యాదవ్, బోడ సతీష్, మరే సంపత్ లను ఎన్నికచేశారు. ఈ కార్యక్రమంలో సర్వసభ్యులు, స్థానిక నాయకులు కొత్త కమిటీకి అభినందనలు తెలిపి మద్దతు ప్రకటించారు.

ఈ సమావేశానికి మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ నుండి మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల బాలరాజు,రాష్ట్ర లీగల్ అడ్వయిజార్ రాయల ఉదయ్ కుమార్ , స్టేట్ కల్చలర్ సెక్రటరీ బూరుగుముఖేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చల్ల కృష్ణ, మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ద్వారా సక్రమంగా సంక్షేమ పథకాలు అందించాలి.

**సిఐటియు కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 1/ అక్షరం న్యూస్ :

స్థానిక సిఐటియు కార్యాలయం లో ఆదివారం జరిగిన మార్బుల్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ. గత అనేక సంవత్సరాలుగా పోరాటాల ద్వారా సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పక్కదారి పట్టిస్తున్నాయని ఆరోపించారు. కార్మిక సంక్షేమ నిధులను సక్రమంగా కార్మికులకు అందజేసే దాంట్లో లోపాలు జరుగుతున్నాయని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో అనేక మంది కార్మికులు వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ కార్డులు పొందలేకపోతున్నారని అన్నారు. లేబర్ ఆఫీసర్లకు గతంలో లాగా సరైన అధికారాలు లేకపోవడం వలన కేవలం పేరుకు నామమాత్రంగానే లేబర్ ఆఫీసర్లు ఉండటం వలన కార్మికులకు ఏ విధమైన ఉపయోగం లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి కేటాయించినటువంటి నిధులను వారికి అందజేయాలని వాటిని వేరే మార్గాల ద్వారా వేరే వాటికి ఉపయోగించకుండా భవననిర్మాణ కార్మికులకి అందజేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పునరాలోచన చేసి ఈ విధానాల అవలంబించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులతో ఆందోళనలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి సురేష్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచికట్ల అనిల్ కుమార్ కు టెక్నాలజీ ఫర్ సోషల్ గుడ్ అవార్డు

- టీ హబ్ లో అవార్డు ప్రదానం -
- ప్రేరణాత్మాక, సామాజిక మార్పు కోసం విశిష్ట కృషికి అవార్డు ప్రధానం
- రాష్ట్ర మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీ ఈటెల రాజేందర్,
- మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి (ఐఏఎస్ ),శాసనసభ స్పీకర్ (మాజీ) మధుసుధనాచారి ఆధ్వర్యంలో అవార్డు ప్రదానం



చొప్పదండి/ కరీంనగర్, డిసెంబర్ 01 (అక్షరం న్యూస్ )

కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ (సీసీఆర్ )వ్యవస్థపాక ఛైర్మన్, సెంటర్ ఫర్ ట్రైనింగ్ %ు% ఎంప్లాయ్మెంట్ (సీటీఈ) అకాడమీ సీఈవో %ు% మేనేజింగ్ డైరెక్టర్ మంచికట్ల అనిల్ కుమార్ "టెక్నాలజీ ఫర్ సోషల్ గుడ్" అవార్డును అందుకున్నారు.సామాజిక మార్పు కోసం కృషి చేస్తున్న వ్యక్తిగా టెక్నాలజీని ఉపయోగించి సమాజాన్ని అభివృద్ధి చేయడంలో, సామాజిక ప్రభావాన్ని అందించడంలో ఆయన విశిష్ట కృషిని ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది.

హైదరాబాద్‌లోని ప్రఖ్యాత టీ-హబ్ లో ఈరోజు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రుల ఆధ్వర్యంలో ఈ అవార్డును అందుకున్నారు. సీసీఆర్ వ్యవస్థాపక ఛైర్మన్‌గా, జాతీయ స్థాయిలో పౌర - మానవ హక్కులు, ఆర్టీఐ, అవినీతి నిర్మూలన - అవగాహన పై ప్రచారం చేస్తున్నారు. టెక్నాలజీ వినియోగంతో 25000 పైగా వాలంటియర్లతో కూడిన ఎన్జీవో స్థాపించడమే కాకుండా, 6000 లకు పైగా సామాజిక, అవినీతి నిర్మూలన స్వచ్ఛంద కార్యకలాపాలకు నేతృత్వం వహించారు. సెంటర్ ఫర్ ట్రైనింగ్ %ు% ఎంప్లాయ్ మెంట్ (సీటీఈ) అకాడమి, సెంటర్ ఫర్ లీగల్ సర్వీసెస్ (సీఎల్ఎస్) కు సీఈవో %ు% మేనేజింగ్ డైరెక్టర్‌గా, విద్య, ఉపాధి న్యాయ సేవల రంగాలను మారుస్తున్నారు. 15 సంవత్సరాల ఐటీ పరిశ్రమ అనుభవంతో, వినూత్న పరిష్కారాలు ప్రభావవంతమైన నాయకత్వం కోసం పేరు గాంచారు. ఐఐటీ రూర్కీ, ముంబాయి యూనివర్సిటీ విద్యార్థిగా, విద్యా ప్రావీణ్యాన్ని ఆచరణాత్మక ఆవిష్కరణలతో కలిపారు. టెక్నాలజీ సామాజిక శ్రేయస్సును కలిపే అనేక కార్యక్రమాలకు ఆద్యులుగా నిలిచారు. సామాజిక ప్రగతికి టెక్నాలజీ శక్తిని చూపించడంలో అనిల్‌కుమార్ ప్రముఖంగా ఉన్నారు.ఆయన కార్యక్రమాలు లక్షలాది మందికి ప్రయోజనం కలిగించాయి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదానం చేశాయి. ఈ అవార్డు, సామాజిక ప్రయోజనంతో కూడిన ఆవిష్కరణలపట్ల ఆయన నిరంతర కృషిని గుర్తించడమే కాక, ఆయనను స్ఫూర్తిదాయక మార్పుల చోదకుడిగా నిలిపింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీటీఈ సీనియర్ లెర్నింగ్ మేనేజర్ చరణ్ కాంత్, మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణ్, ఎన్రోల్మెంట్ ఇన్చార్జ్ అభిరామ్, రీసెర్చ్ మేనేజర్ చంద్రకాంత్, సిసిఆర్ సభ్యులు పి. మనిదీప్, తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడుతున్న అధికార పార్టీ నాయకులు అనాధికార పాటి నాయకులు ఖబర్దార్

**ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షుడు దీకొండ కుమారస్వామి**



చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 01 (అక్షరం న్యూస్ )

ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడుతున్న అధికార పార్టీ నాయకులు అనాధికార పాటి నాయకులు ఖబర్దార్ బిడ్డలారా మా వర్గీకరణకు వ్యతిరేకంగా సభలు పెడుతూ ఓట్లు మాయి సీట్లు మీయా, కాస్కోండి బిడ్డలారా,స్థానిక ఎలక్షన్లో గాని ఎమ్మెల్యే ఎలక్షన్ లో గాని ఏ స్థాయిలో ఆ స్థాయికి పంపించే దిశా కార్యచరణ చేస్తాం బిడ్డ, బిడ్డ మీ ఊసరవెల్లి వేషాలు ప్రజలు గమనిస్తున్నారు నాయకులారా. చెన్నూరు, పెద్దపెల్లి నియోజకవర్గ ప్రజలు అందరు గమనిస్తున్నారు జెడ్పిటిసి ఎలక్షన్లో , స్థానిక ఎలక్షన్లో మా ఓటు బలం చూపెడతాం బిడ్డ, మా ఇండ్లల్లకి నువ్వు ఏ ముఖం పెట్టుకొని వస్తావో చూస్తాం,బిడ్డ జై మాదిగ జై జై మాదిగ అని ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షుడు దీకొండ కుమారస్వామి అన్నారు.

# ఎన్ టి పి సి దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

**ఆర్ ఈ డి కేదారి రంజన్**



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబరు 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి సి పెర్మనెంట్ టౌన్షిప్ పరిధిలోని దేవాలయాల అభివృద్ధి కోసం సహకరిస్తామని ఎన్టిపిసి ఆర్ఈడి కేదారి రంజన్ పాండు అన్నారు.హరిహర దేవాలయ ప్రాంగణంలో ఆదివారం రాత్రి జరిగిన అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో జరిగిన మెట్ల పూజ కార్యక్రమానికి ఎన్టీపీసీ ఆర్ ఈడి కేదారి రంజన్ పాండు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

. పెర్మనెంట్ టౌన్షిప్ లోని హరిహర దేవాలయం తో పాటు వెంకటేశ్వర స్వామి ఆలయం శివాలయం దుర్గామాత ఆలయాలను భక్తుల సౌకర్యార్థం కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. మెట్ల పూజ సందర్భంగా ఆలయ వేద పండితులు రాంపల్లి వామన శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి కి పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు, మెట్ల పూజ అయ్యప్ప స్వామి భక్తి గీతాలతో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఎన్టీపీసీకి చెందిన ఐ సి హెచ్ సి సిబ్బంది మాలాధారణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మెట్ల పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగించారు .

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం పరకాల ఎమ్మెల్యే : రేవూరి ప్రకాష్ రెడ్డి



హన్మకొండ జిల్లా /పరకాల టౌన్ /అక్షరం న్యూస్ :రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల వ్యవసాయ మార్కెట్ యార్డును ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశాడు. అనంతరం మార్కెట్ యార్డులో ఉన్న వరి కల్లాలను ఎమ్మెల్యే పరిశీలించారు. రైతులకు తార్పాలిన్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ధాన్యం కొన్న రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ అవుతుందని, ధాన్యం నగదు తో పాటే బోనస్ 500 రూ అదనంగా ఇస్తున్నామన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నాడు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించాడు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నాడు. ఈ కార్యక్రమంలో రైతులు, ఉన్నంతధికారుల, నాయకుడు, కార్యకార్తలు, తదితరులు పాల్గున్నారు.

# గురుకులాల పై బీఆర్ఎస్ ది కపట ప్రేమ..

**తల్లాడ మండల యూత్**

**కాంగ్రెస్ నాయకులు వారాల అజయ్**



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)

గురుకులాల పై బీ ఆర్ ఎస్ చూపిస్తుంది కపట ప్రేమ మాత్రమే అని యూత్ కాంగ్రెస్ నాయకులు వారాల అజయ్ ఎద్దేవా చేశారు. తల్లాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వంకెడ్ మండలం ఆశ్రమ పాఠశాలలో చిన్నారి మరణించడం చాలా బాధాకరం వారి మరణం పట్ల ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు. గురుకులాలపై బీఆర్ఎస్ ది ధృతరాష్ట్ర ప్రేమనే. అంటే అది ముమ్మాటికి గుడ్డి ప్రేమనే తెరాస నాయకులు శవాలపై రాజకీయాలు చేస్తున్నారు గురుకుల పాఠశాల నందు ఒక విద్యార్థిని ఫుడ్ పాయిజన్ ద్వారా మరణించింది సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవడం జరిగింది.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి మరియు మంత్రిమండలి ఎమ్మెల్యే అక్కడ జరిగిన విషయంపై పర్యవేక్షణ చేస్తూ ఇంకోసారి అలాంటి తప్పు జరగకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు .

# తడికమల్ల నాగేశ్వరావు స్వాతిల కుటుంబానికి అండగా ఉంటా..

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్**



ఖమ్మం/ వైరా డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)

పెద్ద మునగాల కు చెందిన తడికమల్ల నాగేశ్వరావు స్వాతి లకు ఇద్దరు సంతానం మనోజ్ 11 సం.మనీష్ 9 సం ఇద్దరు పుట్టకతో వికలాంగులు మాటలు రావు నడవలేరు వినిపించదు నీరు పేద కుటుంబానికి చెందిన నాగేశ్వరావు స్వాతి లు రెక్కాడితే గానీ దొక్కాడదు ఇద్దరు పిల్లల పోషణ బారంగా మారి ఎవరైనా

ఆదుకుంటారేమో అని దీనంగా ఎదురు చూస్తున్నారు. వారికి కోంత ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటామని హామీ ఇచ్చిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజి సర్పంచ్ పరికపల్లి శ్రీను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగేశ్వరావు కుటుంబానికి త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకుపోతానని దాతలు ముందుకొచ్చి నిరుపేద కుటుంబానికి అండగా ఉండాలని పిలుపనిచ్చారు.. ఈ కార్యక్రమం లో తడికమల్ల తిరుపతి రావు, చాట్ల దన్మోహన్, మరికంటి ఎల్లయ్య, గార్లపాటి నాగరాజు, దేగల కిరణ్, కొమ్మిగిరీ నాగయ్య, తెళ్ళురి ప్రకాష్, పల్లేకంటి నరేష్, నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), డిసెంబరు 01: టీఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటీని సంఘం జిల్లా అధ్యక్షుడు పి.చం ద్రశేఖర్ రావు సమక్షంలో మండల కేంద్రంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఆకుల శ్రీనివాస రావు వ్యవహరించగా, మండల కమిటీ అధ్యక్షుడిగా ఎ.యాదవ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.పవన్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఎ.శ్రీనివాసులు, వై.విజయరాణి, కోశాధికారిగా శాగ నర్సయ్య, కార్యదర్శులుగా టి.జితేందర్, ఎస్.నర్సింహులు,కోన్సలతీన, ప్రభ, మండల కన్వీనర్ గా టి.శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

# చురుకుగా రైల్వేఅండర్ బ్రిడ్జి పనులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)డిసెంబరు 01: రైల్వే అండర్ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రతిపాదికన నిర్వహించిన సంఘటన మం డలంలోని నిడిగొండ రైల్వే గేటు వద్ద ఆదివారం చోటు చేసుకుంది. రఘునాథపల్లి-జనగామ రైల్వే స్టేషన్ల మధ్య ఉన్న నిడిగొం డ రైల్వే గేటును ఎత్తి వేయడానికి రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరయిన విషయం విదితమే. కాజీపేట-సికింద్రాబాద్ అప్ లైన్లో అండర్ బ్రిడ్జి పనులను చురుకుగా నిర్వహించేందుకు రైల్వే సిబ్బందితో పాటు కాంట్రాక్టు కార్మికులు పూనుకున్నారు. ఇందు కోసం రఘునాథపల్లి-జనగామ రైల్వే స్టేషన్ల మధ్య మధ్యాహ్నం ఒంటి గంట నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఏకంగా మూడు గంటల పాటు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. పనులలో నాలుగు హిటాచీలతో పాటు రెండు అతి పెద్ద సైజు క్రేన్లను ఉపయోగించి సుమారు 100 మంది రైల్వే సిబ్బంది మూడు గంటల పాటు యుద్ధ ప్రతిపాదికన పనులు క నిర్వహించారు. బారీ క్రేన్లతో అతి పెద్ద సైజులో ఉన్న అండర్ బ్రిడ్జికి సంబందించిన సెంట్రింగ్ సామాగ్రిని విజయవంతంగా అమర్చారు. దీంతో నిడిగొండ నుండి పతేషాపూర్, ఇబ్రహీంపూర్, మాధారం వెళ్లే ప్రయాణీకులు మూడు గంటల పాటు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మరో మూడు రోజుల తర్వాత డౌన్ లైన్లో సైతం ఇదే తరహాలో సెంట్రింగ్ సామాగ్రిని అమ ర్చనున్నట్లు రైల్వే సిబ్బంది తెలిపారు.

# విసిఐ 106 ఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్గా కొత్తా ప్రమాణ స్వీకారం..

- క్లబ్ అభివృద్ధికి నా వంతుగా కృషి చేస్తా..
- క్లబ్ నూతన గవర్నర్ కొత్తా వెంకటేశ్వరరావు
- ఘనంగా సత్కరించిన విసిఐ క్లబ్..



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని తద్వారా సమాజ అభివృద్ధికి పాటుపడాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు, ప్రముఖ మోటివేటర్, ప్రమాణ స్వీకార, సన్మాన సభ ముఖ్యఅతిథి గంపా నాగేశ్వరరావు అన్నారు. స్థానిక వాసవి గార్డెన్ లో ఆదివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి 106 ఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా నూతన గవర్నర్ కొత్తా వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి క్లబ్ మాజీ గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు నూతన గవర్నర్ గా ప్రముఖ సీనియర్ న్యాయవాది, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొత్తా వెంకటేశ్వరరావు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన సభలో కొత్తాను వాసవి క్లబ్ నిర్వాహకులు ప్రముఖ వ్యాపారులు మిత్రులు గజమాలతో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీత కొత్తా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో వాసవి క్లబ్ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. సేవా కార్యక్రమాలపై దృష్టి సారించి శాశ్వత ప్రాజెక్టు లు ఎక్కువగా అమలు అయ్యేందుకు కృషి చేస్తానని అన్నారు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ కొత్తా వెంకటేశ్వరరావు సారధ్యంలో వాసవి క్లబ్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు మాజీ గవర్నర్ కడవెండి శ్రీనివాసరావు, నాలా సతీష్, దోసపాటి వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు పసుమర్తి చందర్రావు, చిన్ని కృష్ణారావు, పసుమర్తి రామ్మోహన్రావు, 36 డివిజన్ కార్పొరేటర్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, పులిపాటి ప్రసాదు, గోళ్ళ రాధాకృష్ణమూర్తి, గెల్లా కృష్ణవేణి, మా శెట్టి వరప్రసాద్, గుంటుపల్లి దివాకర్ గుప్తా, పసుమర్తి సాంబశివరావు, కోడుమూరి జగన్నాథం, న్యాయవాదులు యాచవరపు గోవర్ధన్ రెడ్డి, దిలీప్ చౌదరి. దిరిశాల కృష్ణారావు. ఆళ్ల నిరోషా. చంద్ర లీలామోహన్. శివ సుబ్రహ్మణ్యం. హెచ్చ హరిబాబు. ఆకులు సతీష్ ఆత్మకూరి వెంకట రామారావు, బచ్చు మురళీకృష్ణ, గార్లపాటి సంతోష్ కుమార్. తదితర ఆర్యవైశ్య ప్రముఖులు కార్యక్రమానికి విచ్చేసి అభినందనలు తెలియజేశారు.

# పౌర హక్కుల నేత న్యాయవాది శంకర్ ఆకస్మిక మృతి..



ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 1: (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరానికి చెందిన, ప్రముఖ సీనియర్ న్యాయవాది, పౌర హక్కుల సంఘం నేత చల్లా శంకర్ (70) శనివారం అర్ధరాత్రి సమయం దాటిన తర్వాత గుండెపోటుతో మృతి చెందారు. శనివారం రాత్రి 8 గంటలకు సమయంలో ఒంట్లో కాస్త నలతగా ఉందని మెడికల్ షాప్ కి వెళ్లి టాబ్లెట్ తెచ్చుకొని వేసుకున్నాడు. ఆరోగ్యపరంగా కాస్త ఇబ్బందిగా ఉండటం చేత ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో గుండెపోటుతో మృతి చెందారు. శంకర్ సిపిఐ ఎంఎల్ జనశక్తి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆయన ఉన్నత పాఠశాల విద్యాభ్యాసం ఇంటర్మీడియట్ డిగ్రీ విద్యాభ్యాసం ఖమ్మంలోని సాగింది. పాఠశాల విద్యార్థి దశలోనే సమాజంలో జరుగుతున్న అక్రమాలపై తీవ్రంగా స్పందించారు. ఖమ్మంలో డిగ్రీ పూర్తి చేసుకున్న అనంతరం ఆయన వరంగల్ లో లా పూర్తి చేశారు అనంతరం ఉస్మానియా హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ పూర్తి చేశారు. పిడిఎస్యు వ్యవస్థాపకుల లో ఒకరు. జిల్లాలో ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా ఆయన పని చేశారు. ఎమర్జెన్సీ సమయంలో ఆయన జైలు జీవితాన్ని అనుభవించారు. 1985లో ఖమ్మం కోర్టులో న్యాయవాదిగా నమోదు చేసుకొని ప్రముఖ సీనియర్ న్యాయవాది పోట్ల వేణు వద్ద జూనియర్గా ఐదు సంవత్సరాలు పాటు పనిచేశారు. న్యాయవాదిగా పని చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరహక్కుల సంఘం లో క్రియాశీలకంగా బాధ్యతలు నిర్వహించారు. నక్సలైట్ ఉద్యమాలకు సంబంధించిన కేసులను ఆయన చేపట్టి వాదించారు. ఆదివాసి హక్కుల విషయంలోనూ. ఎన్కౌంటర్ల విషయంలోనూ దివంగత పౌరహక్కుల నేతలు కన్నాభిరామన్, బాలగోపాల్ తదితర ప్రముఖ నాయకులతో కలిసి పని చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా టాడా కేసును ఎదుర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి అనేక కేసులను ఎదుర్కొని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన శంకర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని పలువురు ప్రముఖులు శంకర్ నివాసంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో పేర్కొన్నారు. సాయంత్రం జరిగిన అంత్యక్రియలలో రాజకీయాలకతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు

# వైరా క్రాంతి జూనియర్ కళాశాల లో ఎయిడ్స్ డే...




ఖమ్మం/ వైరా డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)

వైరా స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్. ఎస్ .ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవాన్ని విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి మహమ్మారి ఒకసారి శరీరంలో ప్రవేశిస్తే మనిషి ప్రాణం తీసే అంతవరకు విడిచిపెట్టదని, హెచ్ఐవి ఉన్నవారిని ముట్టుకోవడం, మాట్లాడటం, స్నేహం చేయడం, కలిసి భోజనం చేయడం ద్వారా హెచ్ఐవి రాదని, ఎవరు భయపడాల్సిన అవసరం లేదని హెచ్ఐవి సోకిన వారిని ప్రేమతో మాట్లాడటం గౌరవించడం అనేది అవసరమని యువతీ యువకులకు అవగాహన కల్పించారు.. క్రమశిక్షణతో కూడిన జీవనశైలితో ఇటువంటి మహమ్మారి తప్పించుకోవడమే కాక ప్రజలను ఈ విషయమై చైతన్యవంతులు చేయగలరని సూచించారు.. ఎయిడ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత, ఎన్ఎస్ఎస్ పిఓ లింగారావు, అధ్యాపకులు వేణు, నరేంద్ర, చైతన్య, స్పందన, రామకృష్ణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు...

# హామీలు కొండంత అమలు గోరంత ..

- రైతుల్లో నిరుత్సాహం...
- అభివృద్ధి పేరుతో రైతులు నష్టపోవాలా ?
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు



ఖమ్మం/ వైరా డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)

వైరా:- రైతు సంక్షేమానికి కొండంత హామీలు ఇచ్చి అమలు గోరంత చేయకుండా రైతు పండగ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం తో రైతులను నిరాశ పరిచింది అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా సిపిఎం కార్యాలయం లో వైరా స్టడీ సర్కిల్, మహిళా శాఖ సభ్యులు సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవ రైతు పండగ సభ లో రైతులందరికీ రుణమాఫీ, రెండు పంటలకు ఎకరాకు రూ 15 వేల చొప్పున నిధులు విడుదల చేస్తారని కుంటే ప్రభుత్వం మొండి చెయ్యి చూపింది అని రాంబాబు అన్నారు. ఇక కౌలు రైతులు, ఉపాధి కూలీల భరోసాకు అతీగతీ లేదని అన్నారు. అభివృద్ధి జరగాలంటే రైతులు నష్టపోవాలని , ఎకరాకు ఇరవై లక్షల రూపాయలు పరిహారం లగచర్ల రైతులకు ఇస్తామని ముఖ్యమంత్రి రైతు పండగ సభ లో చెప్పటం తీవ్ర ఆక్షేపణయం అన్నారు, భూమి కి బదులు భూమి ఇవ్వాలని, లేకపోతే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రం లో అభివృద్ధి కి భూ సేకరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్,వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, తోట నాగేశ్వరావు, పారుపల్లి చంద్రశేఖర్ బాబు,పట్టణ కమిటీ సభ్యులు తోట కృష్ణవేణి,శాఖ కార్యదర్శి కంసాని మల్లికంబా, తోట పద్మా , నారి కొండ అమరేంద్ర, వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ వైరా ఆధ్వర్యంలో విస్తృత సేవలు..






ఖమ్మం/వైరా డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)

ఒక వ్యక్తిగా చేసే సేవలకన్నా సంఘటితంగా, సముదాయంగా క్లబ్ ఆధ్వర్యంలో చేసే సేవలు ఎక్కువ మందికి చేయవచ్చని లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ అన్నారు అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక సాయిబాబా మందిరం నందు జరిగిన జనరల్ బాడీ సమావేశము నందు ఆయన పాల్గొని మాట్లాడుతూ క్లబ్బు సేవా కార్యక్రమాలు ఇంకా విస్తరించాలని క్లబ్ సభ్యులందరూ సహకరించాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి కి చెందిన బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థినికి లాప్టాప్ ను అందజేసిన అనంతరం రెండు కిడ్నీలు దెబ్బతిని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ ట్రీట్మెంట్ తీసుకుంటున్న పెదరాంపురం కు చెందిన ఆటో కార్మికుడు నాగుల్ మీరాకు 12500/- రూపాయల మందులు నిమిత్తం క్లబ్ సభ్యుల సహకారంతో అందజేయగా, నూతనంగా క్లబ్లో చేరిన సభ్యులకు అందజేసిన కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ యు శ్యాంబాబు, రీజన్ చైర్మన్ డి పూర్ణచంద్రరావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్ర రావు డిస్టిక్ క్యాబినెట్ జాయింట్స్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్ క్లబ్ కార్యదర్శి అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సీనియర్ మహిళల కబడ్డీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక





జనగామజిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్ )డిసెంబరు 01:

జిల్లా స్థాయి సీనియర్ మహిళల కబడ్డీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని మండలంలోని నిడిగొండ సెయింట్ పీటర్స్ ఫౌండేషన్ హైస్కూల్ ఆవరణలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోషియేషన్ అధ్యక్షుడు వై.కుమార్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా స్థాయి సీనియర్ మహిళల కబడ్డీ పోటీలకు ఎంపికయిన క్రీడాకారులకు ఆరు రోజుల పాటు కోచింగ్ క్యాంపు నిర్వహిస్తామని, ఈ నెల 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు హైదరాబాద్ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో హైద బాద్ రాష్ట్ర కబడ్డీ అసోషియేషన్ జాయింట్ సెక్రెటరీ తోటకూరి గట్టయ్య, ఎదునూరి ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు, సుధాకర్, అన్నెపు కుమార్, నూకల రాజన్న చందర్, రాజు, అనిత, రేణుక, సురేష్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఆలోచించి.. పేదలకు సహకరిద్దాం..

- సమాజం పట్ల బాధ్యత.. సేవాగుణం..
- మానవత్వంతో జీవించాలి.. పెరుగు ప్రసాద్
- యాచకులకు భోజన ప్యాకెట్లు అందించిన
- పెరుగు ప్రసాద్..





ఖమ్మం/ వైరా డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)

జీవితం చాలా చిన్నది. ఉన్నంతకాలం సమాజం పట్ల.. బాధ్యత. సేవాగుణం. మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలి పెరుగు ప్రసాద్.. సూచించారు.

జిల్లాలో రోడ్ల వెంట తిరుగుతున్న యాచకులకు తల్లాడ మండలంలోని మంగాపురం ప్రధాన రహదారి పక్కన ఉన్న ఆంటోనీ స్టూడియో అధినేత పెరుగు ప్రసాద్ యాదవ్ భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రతి శనివారం తన కారులో భోజన ప్యాకెట్లను ఉంచి రోడ్ల వెంట ప్రయాణించే యాచకులకు భోజనం ప్యాకెట్లు అందించారు. తల్లాడ నుండి ఖమ్మం వరకు వెళ్లి ప్రధాన రహదారి వెంట ఉన్న బిచ్చగాళ్లకు వాటిని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తన సొంత ఖర్చులతో ప్రతి శనివారం యాచకులకు ఇలా భోజనం అందిస్తానని పేర్కొన్నారు. తాను ఆ ఒక్క రోజు ఉపవాసం ఉండి యాచకులందరికీ భోజనం అందించిన అనంతరం ఉపవాసం విడుస్తానని పేర్కొన్నారు. యాచకులు దేవుళ్ళతో సమానమని, మానవసేవే మాధవసేవగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు.

# అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం స్థానిక రామాలయం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఇరుముడి కార్యక్రమం సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత 40 రోజుల నుండి ఎంతో నిష్ఠతో, కఠినమైన నియమాలతో దీక్ష చేపట్టి ఇరుముడి కట్టుకున్న బానోత్ వీరన్న గురుస్వామి, జక్కంపూడి ఉపేందర్ గురు స్వామి బాదావత్ నాగరాజ్ స్వామి, భూక్య రవి స్వామి మరియు దాదాపు 40 మంది అయ్యప్ప స్వాముల శబరి యాత్ర ప్రశాంతంగా



జరగాలని, కోరుకుంటున్నట్లుగా తెలిపారు. తమిళనాడులో కురుస్తున్న భారీ వర్షాలను జాగ్రత్తగా గమనించి, అందరూ ఎట్టి పరిస్థితులలో కూడా అందరూఒకే చోట ఉండేటట్లుగా కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో

భానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జున రావు, గుంటుపల్లి వెంకట్రావు, శీలం పుల్లయ్య భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, దిండిగల శబరి నాథ్, అల్లిక బక్కయ్య గుగులోత్ కిషన్, మొగిలి ముత్తిలింగం, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609